www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


## విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183



తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 61 | సోమవారం | 23, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥


# ప్రధాని మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం



- 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో సత్కరించిన కువైట్ ఎమిర్ షేక్ మిశాల్ అల్-అహ్మద్ అల్-బాజెర్ అల్-సబా

**న్యూఢిల్లీ,డిసెంబర్22(వార్త వేదిక సూర్య):** ప్రధాని నరేంద్ర మోడీకి కువైట్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్' తో సత్కరించింది. కువైట్ ఎమిర్ షేక్ మిశాల్ అల్-అహ్మద్ అల్-బాజెర్ అల్-సబా ఈ అవార్డును అందజేశారు. వివిధ దేశాల నుంచి ప్రధాని మోడీకి లభించిన 20వ అంతర్జాతీయ అవార్డు ఇది.

స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలకు, రాజకుటుంబం సభ్యులకు కువైట్ ఈ పురస్కారం అందజేస్తుంది. గతంలో అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్‌క్లింటన్, జార్జ్‌బుష్ తదితరులు దీన్ని అందుకున్నారు.

కువైట్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ఆదివారం ఆ దేశ ఎమిర్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతంతోపాటు ఫార్మా, ఐటీ, ఫిన్‌టెక్, సెక్యూరిటీ వంటి కీలక రంగాల్లో సహకారంపై చర్చించినట్లు ప్రధాని ట్వీట్ చేశారు. ఇరుదేశాల మధ్య సాధారణ భాగస్వామ్యాన్ని వ్యూహాత్మకస్థాయికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. అనంతరం క్రౌన్ ప్రిన్స్ షేక్ సబా అల్-ఖాలీద్ అల్-సబాతో సమావేశమయ్యారు. రక్షణ, వాణిజ్యం వంటి రంగాలపై చర్చలు నిర్వహించారు. అంతకుముందు బయాన్ ప్యాలెస్‌లో గౌరవ వందనం స్వీకరించారు.

## మిమ్మల్ని చూస్తుంటే నాకు 12 గంటలు పని చేయాలనిపిస్తోంది

- కువైట్‌లో కార్మికులతో మోదీ

**న్యూఢిల్లీ,డిసెంబర్22(వార్త వేదిక సూర్య):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కువైట్‌లో పని చేస్తోన్న భారతీయ కార్మికులతో సంభాషించారు. దేశ అభివృద్ధికి వారు చేస్తున్న కృషిని కొనియాడారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం కువైట్‌కు వెళ్లిన ప్రధాని.. గల్ఫ్ స్పిక్ లేబర్ క్యాంప్‌ను సందర్శించారు. అక్కడి భారతీయ కార్మికుల ఆకాంక్షల గురించి మాట్లాడారు. "వికసిత్ భారత్ 2047" దార్శనికతతో వారిని అనుసంధానం చేశారు.

మిగతా 2లో..





# రేవంత్ రెడ్డికి అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**అల్లు అర్జున్ అన్నమాటలు వెనక్కి తీసుకోవాలి :**

**అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టవలసిన అవసరం ఏమొచ్చింది : మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్,డిసెంబర్22(వార్త వేదిక సూర్య):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సినీ నటుడు అల్లు అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలపై ఎదురుదాడిగా తన ఇమేజ్ దెబ్బతీశారంటూ అర్జున్ మాట్లాడటం సరికాదన్నారు. నిన్న సాయంత్రం(శనివారం) జరిగిన ప్రెస్‌మీట్‌లో అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలపై కోమటి రెడ్డి స్పందించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు లీగల్ టీమ్

మిగతా 2లో..

## సంధ్య థియేటర్ దరఖాస్తును తిరస్కరించాం

- అర్జున్ వాహన వీడియోను విడుదల చేసిన సీపీ ఆనంద్
- డ్యూటీలో ఉన్న పోలీసు అధికారులతో మాట్లాడించిన కమిషనర్

**హైదరాబాద్,డిసెంబర్22(వార్త వేదిక సూర్య):** అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తాము తిరస్కరించామని అయితే, అనుమతి లేదన్న విష యాన్ని థియేటర్ వాళ్లు అల్లు అర్జున్‌కు చెప్పారో, లేదో తెలియదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. అల్లు అర్జున్ పుష్ప-2



ప్రీమియర్ షో సందర్భంగా ప్రజలకు వాహనం పైనుంచి అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న వీడియోను కూడా సీపీ విడుదల ఈ సందర్భంగా చేశారు. ఇది చూసిన తర్వాతైనా మీకు అర్థం కావడంలేదా అని ప్రశ్నించారు.సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకు వెళతామని చెప్పారు. తొక్కిసలాట వేళ

మిగతా 2లో..

# ఈసీ కొత్త రూల్స్!

- ఇకపై పోలింగ్ సీసీటీవీ ఫుటేజ్ చెక్ చేసేందుకు నో ఛాన్స్
- సీసీ కెమెరాల వీడియోలు, వెబ్‌కాస్టింగ్ బహిరంగపరచకుండా చర్యలు
- అభ్యర్థులపై వీడియో రికార్డింగుల వెల్లడి నిషేధం
- నిబంధనల్లో ఈసీ మార్పులు





**న్యూఢిల్లీ,డిసెంబర్22(వార్త వేదిక సూర్య):** ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం (ఈసీ) మార్పులు

మిగతా 2లో..

## అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి

- అల్లు అర్జున్ ఇంటి ముందు ఓయూ జేఏసీ ఆందోళన
- అల్లు అర్జున్ ఇంట్లోకి వెళ్లే ప్రయత్నం చేసిన విద్యార్థులు
- రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం ప్రకటించాలని డిమాండ్
- అల్లు అర్జున్ ఇంటి ఆవరణలో పూలకుండీలు ధ్వంసం చేసిన విద్యార్థులు
- ఆందోళనకారులను అరెస్టు చేసి పీఎస్‌కు తరలించిన పోలీసులు
- ఇంటి గోడలు ఎక్కి నినాదాలు, రేవంతి కుటుంబానికి న్యాయం చేయాలని ఓయూ జేఏసీ డిమాండ్

**హైదరాబాద్,డిసెంబర్22(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్‌లోని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇంటిని ఓయూ జేఏసీ నాయకులు

మిగతా 2లో..

## అర్జున్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి..

# లేకపోతే తోలుతీస్తాం

- అర్జున్‌కి తెలంగాణలో ఆధార్ కార్డు ఉందా
- ఆధార్ కార్డు ఆంధ్రలో ఉందా తెలంగాణలో ఎక్కడ ఉందో కూడా తెలియదు
- నువ్వు ఏమన్నా తీస్‌మార్ ఖాన్ అనుకుంటున్నావా
- నువ్వు బాధితుడివా ఏ రకంగా బాధితుడివి
- ముద్దాయిగా ఉన్న వ్యక్తి ప్రెస్ మీట్ పెట్టొచ్చా
- ఇష్టం వచ్చినట్లు తిడితే రీల్స్ కట్ చేస్తాం
- మీరు ఉన్నదే.. లీజు జాగాలో
- సినిమా వాళ్ల దాదాగిరి ఏంటీ
- అర్జున్ తీరుపై విరుచుకుపడ్డ ఏసీపీ విష్ణుమూర్తి
- అల్లు అర్జున్ వర్సెస్ తెలంగాణ సర్కార్

**హైదరాబాద్,డిసెంబర్22(వార్త వేదిక సూర్య):** "ఓ సినిమా యాక్టర్ నిన్న ప్రెస్ మీట్ పెట్టారు. ఆ ఘటన ఒక యాక్సిడెంట్ అని, అందుకు ఎవరూ కారకులు కారని చెప్పారు. ఆయనపై ఎవరికీ పగ లేదు. కానీ ఆయన చేసే పనులు రాజ్యాంగానికి, చట్టానికి లోబడి ఉన్నాయా, లేదా అనేది చూసుకోవాలి. ఆయనేమీ పాలుతాగే పిల్లవాడు కాదు. 40 ఏళ్లు పైబడిన వ్యక్తి. ఎంత జాగ్రత్తగా ప్రవర్తించాలి,





ఎంత హుందాగా వ్యవహరించాలి ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి అని ప్రశ్నించారు. అల్లు అర్జున్ బాధ్యత పౌరుడిగా ప్రవర్తించలేదని, సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ బౌన్సర్ల తోపులాటతోనే మహిళ చనిపోయిందన్నారు. బౌన్సర్లతో దౌర్జన్యం కరెక్ట్ కాదని, పబ్లిక్ ప్లేసులలో సెలెబ్రెటీలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పోలీసులు తమ విధులను సరిగానే వ్యవహరించారని, పోలీ సులంటే కనీస గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని, పోలీ సులపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. అధికారులను ఇష్టం వచ్చినట్లు

మిగతా 2లో..



## హీరో అయితే మాకేంటీ..

- అల్లు అర్జున్‌పై మండి పడిన డీజీపీ..
- తొక్కిసలాటపై మాట్లాడిన డీజీపీ..
- ప్రజల భద్రత ముఖ్యమంటూ వ్యాఖ్యలు..

**హైదరాబాద్,డిసెంబర్22(వార్త వేదిక సూర్య):** పుష్ప2 మూవీ రిలీజ్ నేపథ్యంలో జరిగిన తొక్కిసలాట ఘటన ప్రస్తుతం పెను దుమారంగా మారింది. ఈ ఘటనపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ఫైర్ అయ్యారు. అల్లు అర్జున్ ను ఏకిపారేశారు. ఆయన రావడం, కారు నుంచి లేచి అభివాదం చేయడం వల్ల.. రోడ్ షో వల్లే ఈ ఘటన జరిగిందన్నారు. అదే విధంగా.. రేవతి అనే మహిళ చనిపోయింది. ఆమె కొడుకు శ్రీతేజ్ చావు, బతుకుల మధ్యలో ఉన్నాడు.

మిగతా 2లో..

# అన్నదాతలారా.. రైతు భరోసా ఎగవేతల మోసాన్ని ఎదిరించండి

- ఆంక్షలు..కోతలతో సగం మందికి ఎగనామం పెట్టే ఎత్తులను చిత్తుచేయండి
- ప్రతి ఎకరాకు.. ప్రతి రైతుకు పెట్టుబడి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టండి
- రైతన్నలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్,డిసెంబర్22(వార్త వేదిక సూర్య):** రైతుబంధు, రైతుభరోసా ఎగవేసేందుకు సిద్ధమవుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎక్కడికక్కడ నిలదీసి, ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆ మేరకు ఆయన రైతాంగానికి బహిరంగలేఖ రాశారు.శాసనసభలో రైతు భరోసాపైనా ఏమీ చెప్పకుండా..ఎటూ తేల్చకుండా సంబంధంలేని అంశాలపైకి చర్చను మళ్లించి అసలు సంగతిని అతి తెలివితో పక్కదారి పట్టించాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వరుస చూస్తే..కోతలు కొర్రీలు పెట్టి రైతు భరోసాను సగానికి సగం ఎగవేసే ఎత్తుగడతో ఉన్నట్టు అర్థమైంది. అన్నదాతలారా తస్మాత్ జాగ్రత్త! వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది.ఇప్పుడు మేల్కోకపోతే భరోసా వుండదు. గోస మాత్రమే మిగులుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ మార్గదర్శకాలనే రైతు భరోసా కూడా వర్తింపజేస్తామని చెబుతున్నది. అదే..గనుక జరిగితే రాష్ట్రంలో సగం మంది రైతులకు కూడా పెట్టుబడి పైసలు రావు!

రైతు బంధు మీద కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారం అంతా.. రైతు భరోసాకు కోతలు పెట్టే దురుద్దేశంతో చేస్తున్నదే! రూ. 22 వేల కోట్లు రియల్ ఎస్టేట్ ప్లాట్లకు .. క్రషర్లకు ఇచ్చారని



దుష్టబుద్ధితో దుర్మార్గమైన ప్రచారం చేస్తూ రైతులను అవమానిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. చైతన్యవంతమైన తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ సర్కారు ఎత్తులను నక్కజిత్తులను తిప్పికొట్టాలి. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులకు గల్లా పట్టి నిలదీయాలి.

నిన్న ఎన్నికల్లో చెప్పిన మాటలేంటి.. ఇప్పుడు చేస్తున్న మాయలేంటని మంత్రులను ఎమ్మెల్యేలను నిగ్గదీసి ప్రశ్నించాలి. రైతుల ఆకాంక్ష ఏంటో.. అభిప్రాయం ఏంటో తెలిసేలా సెగ పుట్టించాలి. మౌనంగా వుంటే దగా పడతాం.

నోరు విప్పకుంటే అన్యాయమైపోతాం. సాధించుకున్న పెట్టుబడి హక్కు గంగలో కలిసిపోతుంది. మీతో కలిసి మేము నడుస్తాం. మీ ఆందోళనకు అండగా ఉంటాం. వంచన చేయడానికి చూస్తున్న కాంగ్రెస్ గ్రామాల్లో దంచికొడదాం. కొట్లాట మనకు కొత్తగాదు, బీఆర్ ఎస్ అంటే.. భారత రైతు సమితి. రైతులకు కేసీఆర్ సర్కారు ఇచ్చిన రక్షణ కవచాలను కాంగ్రెస్ కబళిస్తుంటే చూస్తూ ఊరుకోం.

## ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి చుక్కెదురు!

**హైదరాబాద్,డిసెంబర్22(వార్త వేదిక సూర్య):** ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డికి చుక్కెదురు అయ్యింది. ప్రజావాణిలో తమ దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరించాలని కోరుతూ

మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్ చేయండి**



# జగిత్యాల అభివృద్ధికి నిధుల మంజూరు చేయండి

**సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, ఎంపీ ధర్మపురి అరవింద్**

**జగిత్యాల, డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):** జగిత్యాల పట్టణం జిల్లాగా మారిన తర్వాత జిల్లా హెడ్ క్వార్టర్ వేగవంతంగా అభివృద్ధి చెందుతూ అన్ని వైపులా విస్తరించింది. ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ ద్వారా 5 చెరువులు ముప్పల చెరువు, కండ్లపల్లి చెరువు, మోతె చెరువు, చింతకుంట, లింగం చెరువు వంటి చెరువుల్లోకి మురుగునీరు చేరడంతో నీటి వనరులు కలుషితమవుతున్నాయి.జగిత్యాల పట్టణ పారిశుధ్యం దృష్ట్యా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అవసరమని, మురుగునీటి శుద్ధి ప్లాంట్ అవసరమని కేంద్రానికి ప్రతిపాదనల కోసం ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, నిజాంబాద్ ఎంపీ అరవింద్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆయనను కోరారు.

జగిత్యాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి చేయూతని ఇవ్వాలని ఆయన కోరారు.


## వార్త వేదిక సూర్య క్లాసిఫైడ్స్

వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రికలో ప్రకటనల కొరకు ఈ నంబర్‌లో

99853 89183

సంప్రదించండి..











www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## సంధ్య థియేటర్ దరఖాస్తును తిరస్కరించాం

(మొదటి పేజీ తరువాయి)

థియేటర్ లో ఉన్న అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు పోలీసులు తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు. ఆ రోజున విధుల్లో ఉన్న పోలీసు అధికారులతోనూ సీపీ తన ప్రెస్ మీట్లో మాట్లాడించారు. అక్కడున్న రెండు థియేటర్లకు ఒకటే ఎంట్రీ, ఎగ్జిట్ ఉన్నందున అల్లు అర్జున్ ను రావొద్దని చెప్పామని, ఆ సమయంలో జరిగిన తొక్కిసలాటలో తాను కూడా చనిపోతానేమో అనుకున్నానని ఓ పోలీసు అధికారి వెల్లడించారు. తొక్కిసలాట విషయాన్ని అల్లు అర్జున్ మేనేజర్ కు తెలియజేశామని, ఓ మహిళ చనిపోయింది, బాలుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని చెప్పామని వివరించారు. కానీ, అల్లు అర్జున్ వద్దకు మేం వెళ్లేందుకు ఆ మేనేజర్ ఒప్పుకోలేదని స్పష్టం చేశారు. అల్లు అర్జున్ అక్కడ్నించి వెళ్లి పోకుంటే పరిస్థితి చేయి దాటిపోతుందని చెప్పామని, అయిన ప్పటికీ వినిపించుకోలేదని, సినిమా మొత్తం చూసి వెళ్లడానికే అల్లు అర్జున్ నిర్ణయించుకున్నారని ఆరోపించారు. దాంతో, డీసీపీ వెళ్లి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారని ఆ పోలీసు అధికారి వెల్లడించారు. మొత్తానికి నిన్న అల్లు అర్జున్ ప్రెస్‌మీట్‌కు సమాధానంగా సీపీ ప్రెస్‌మీట్ పెట్టినట్లు కనిపిస్తోంది.

## మిమ్మల్ని చూస్తుంటే నాకు 12 గంటలు పని చేయాలనిపిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

“నేను వికసిత్ భారత్ 2047 గురించి మాట్లాడుతున్నాను. ఎందుకంటే ఇక్కడికి పని చేయడానికి వచ్చిన నా దేశంలోని కార్మిక సోదరులు కూడా అతని గ్రామంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఎలా నిర్మించాలో ఆలోచిస్తారు. ఈ ఆకాంక్షే నా దేశానికి బలం” అని ప్రధాని మోదీ అన్నారు. “మన రైతులు, కూలీలు పొలాల్లో ఎంతో కష్టపడుతున్నారనే దాని గురించి నేను రోజంతా ఆలోచిస్తూంటాను” అని భారతీయ రైతులు, కూలీల శ్రమను కూడా ఆయన గుర్తించారు. ఇంటరాక్షన్ సందర్భంగా, రైతులు, కార్మికుల అంకితభావం తనను కష్టపడి పని చేయడానికి ప్రేరేపిస్తుందని మోదీ అన్నారు. వీళ్లంతా 10, 11 గంటలు కష్టపడి పనిచేయడం చూస్తుంటే నేను కూడా 11 గంటలు పనిచేయాలి. అవసరమైతే 12 గంటలు పని చేయాలనిపిస్తుందని చెప్పారు.

“మీరు మీ కుటుంబం కోసం కష్టపడుతున్నట్టే నేను నా కుటుంబం కోసం పని చేస్తున్నాను. నా కుటుంబంలో 140 కోట్ల మంది ఉన్నారు. కాబట్టి నేను కొంచెం ఎక్కువ పనిచేయాలి” అని మోదీ తెలిపారు. కార్మికులను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని మోదీ.. ప్రతి చోటా ప్రజలకు సులభంగా కమ్యూనికేషన్‌ను సులభతరం చేసే చౌకైన డేటా రేట్లను కలిగి ఉన్న భారతదేశం గురించి మాట్లాడారు. “భారతదేశంలో చౌకైన డేటా (ఇంట ర్నెట్) ఉంది. మనం ప్రపంచంలో ఎక్కడైనా లేదా భారతదేశంలో కూడా ఆన్‌లైన్‌లో మాట్లాడాలనుకుంటే దానికయ్యే ఖర్చు చాలా తక్కువ. మీరు వీడియో కాన్ఫరెన్స్‌లు చేసినా, కూడా ఖర్చు చాలా తక్కువే. ఈ విషయంలో ప్రజలకు గొప్ప సౌలభ్యం ఉంది. వారు ప్రతిరోజూ సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడవచ్చు” అని మోదీ చెప్పారు.

### 43ఏళ్లలో .. తొలి ప్రధాని

43 ఏళ్లలో గల్ఫ్ దేశం కువైట్‌లో పర్యటించిన తొలి భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. కువైట్ పర్యటన సందర్భంగా, ప్రధాన మంత్రి షేక్ సాద్ అల్ అబ్దుల్లా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ‘హలా మోదీ’ కార్యక్రమంలో భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమయంలో, అతను బ్లూ కాలర్ భారతీయ కార్మికులు నివసించే లేబర్ క్యాంపును కూడా సందర్శించారు. కువైట్‌లో భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ..ఇక్కడ మినీ ఇండియా ఆవిర్భవించిందని అన్నారు. భారత దేశంలోని ప్రతి ప్రాంతం నుంచి ప్రజలు ఇక్కడికి వచ్చారని ప్రధాని చెప్పారు. గతంలో కూడా విదేశాల్లోని భారతీయ కార్మికులతో మోదీ సమావేశమై వారితో సంభాషించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. 2016లో ప్రధాని మోదీ సౌదీ అరేబియాలోని రియాద్‌లోని ఎల్అండ్‌టీ కార్మికుల నివాస సముదాయాన్ని సందర్శించారు.

## హీరో అయితే మాకేంటీ..

(మొదటి పేజీ తరువాయి)

అలాంటి సమయంలో.. ఒక్కరైన వెళ్లి వాళ్ల కుటుంబాన్ని పరామర్శించారా.. అని ఫైర్ అయ్యారు. అల్లు అర్జున్ కు కాలు విరిగిందా.. చేతులు విరిగాయా.. కిడ్నీలు పాడైయ్యాయా.. అంటూ ఫైర్ అయ్యారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అల్లు అర్జున్ కూడా.. రాత్రి మీడియా సమావేశం నిర్వహించి.. రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

తాను.. రోడ్ షో నిర్వహించలేదని.. తనను ఏ పోలీసులు కలవలేదని స్పష్టం చేశారు. తన క్యారెక్టర్ ను పూర్తిగా తప్పుగా ఎలివేట్ చేస్తున్నారన్నారు. అయితే.. ఈ ఘటన ప్రస్తుతం రాజకీయంగాను.. ఇండస్ట్రీ పరంగాను కూడా కాక రేపుతుందని చెప్పుకొవచ్చు. తాజాగా.. ఈ ఘటనపై తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డి స్పందించారు. తమకు అందరు ఒక్కటేనని స్పష్టం చేశారు. కరీంనగర్ లోని కొత్త పల్లిలో భరోసా కేంద్రాన్ని డీజీపీ ప్రారంభిచారు. ఈ క్రమంలో అల్లు అర్జున్ ఘటనపై మాట్లాడినట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ కి తామేం వ్యతిరేకత కాదని స్పష్టం చేశారు. చట్టప్రకారం తాము.. యాక్షన్ తీసుకున్నట్లు తెలిపారు. ఆరోజు జరిగిన సంఘటన దురదృష్టకరమన్నారు.

పౌరుల భద్రత, వారి సెఫ్టీ తమ ప్రథమ ప్రయారిటీ అన్నారు. సినిమా ప్రమోషన్ లు పౌరుల భద్రత కంటే.. ముఖ్యం కాదని కూడా జితేందర్ రెడ్డి మాట్లాడినట్లు తెలుస్తోంది. మోహన్ బాబు వ్యవహారంలో కూడా చట్టం తనపని తాను చేసుకుని వెళు తుందని డీజీపీ అన్నారు. మరొవైపు నిన్న అల్లు అర్జున్ ప్రెస్ మీడియాపై ప్రస్తుతం రాజకీయంగా దుమారంగా మారింది. బీజేపీ నేతలు , బీఆర్ఎస్ పార్టీలు అల్లు అర్జున్ కు మద్దతుగా నిలిచినట్లు తెలుస్తోంది.

## ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి చుక్కెదురు!

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫైల్ పంపారు. ప్రజావాణి నుంచి ఫైల్ వస్తే, చిన్నారెడ్డి దానిపై ఎండార్స్ చేసి పంపితే క్లియర్ చేయాలా అనుకున్న సదరు ప్రిన్సిపల్ సెక్రటరీ ఆ ఫైల్ ను తిప్పిపంపేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో వారానికి రెండు రోజులు నిర్వహిస్తోన్న ప్రజావాణిని ప్రభుత్వంలోని వివిధ శాఖలు సీరియస్ గా తీసుకోవడం లేదని స్పష్టమవుతోంది. ముఖ్యమంత్రి చూస్తున్న మంత్రిత్వ శాఖకు ప్రజావాణి నుంచి వచ్చిన అర్జీని కూడా తిప్పిపంపారు అంటే ఆ శాఖ పనితీరు ఎలా ఉందో అర్థమవుతోంది. మున్సిపల్ శాఖకు షాడో మంత్రిని తానేనని చెప్తూ రేవంత్ సన్నిహితుడు ఒకరు మైత్రివనం పక్కనే ఉన్న స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లో అడ్డా పెట్టి తనకు కమీషన్లు ఇస్తేనే తప్ప ఫైళ్లు క్లియర్ చేసేది లేదని తెగేసి చెప్తున్నాడు. తాను ఇషారా ఇస్తే తప్ప ఏ ఒక్క ఫైల్ కూడా క్లియర్ చేయొద్దని ఇద్దరు సీనియర్ అధికారులు సదరు షాడో మినిస్టర్ అల్టిమేటం కూడా ఇచ్చారు. దీంతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖతో పాటు హెచ్ఎండీఏలో గుట్టలు గుట్టలుగా ఫైళ్లు పేరుకుపోతున్నాయి.

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట్ మండలం పోతాయిపల్లెకు చెందిన పిట్టు ఇందిర తమకు చెందిన 12.02 ఎకరాల ఓపెన్ ల్యాండ్ ను రెసిడెన్షియల్ ల్యాండ్ గా కన్వర్షన్ చేయాలని కోరుతూ 2023లో దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తును పరిశీలించిన అధికారులు ఆ భూమిని రెసిడెన్షియల్ గా కన్వర్షన్ చేయడానికి అవసరమైన నిర్దేశిత చార్జీలు చెల్లించాలని సూచించారు. 2023 నవంబర్ 14న చాలన్ రూపంలో అర్జీదారు రూ.97,56,265.20 రూపాయలు చెల్లించారు. ఆమె కన్వర్షన్ చార్జీలు చెల్లించారు కాబట్టి సదరు భూమిని రెసిడెన్షియల్ ల్యాండ్ గా మార్చాలని కోరుతూ హెచ్ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్ అప్పటి ఎంఏయూడీ స్పెషల్ సీఎస్ కు లేఖ రాశారు. 13 నెలల క్రితమే అర్జీదారు ప్రభుత్వానికి కన్వర్షన్ చార్జీలు చెల్లించినా ఇప్పటి వరకు ల్యాండ్ కన్వర్షన్ చేయలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇలా ల్యాండ్ కన్వర్షన్ కోసం చేసుకున్న దరఖాస్తులను పెద్ద సంఖ్యలో పెండింగ్‌లో పెట్టారు. ఏడాది గడిచినా తమ భూమిని కన్వర్షన్ చేయకపోవడంతో అర్జీదారు ఈనెల 17న ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డిని కలిసి తన గోడు చెప్పుకున్నారు. స్పందించిన చిన్నారెడ్డి సదరు అర్జీని పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని కోరుతూ ఆ అర్జీపై ఎండార్స్ చేసి అదే రోజు ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపారు. సదరు దరఖాస్తును ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ తిప్పిపంపారు. ప్రజావాణి నుంచి అలా ఎంఏయూడీకి దరఖాస్తు వెళ్లడం.. అంతేవేగంగా సదరు అర్జీ వెనక్కి రావడం చకచకా జరిగిపోయాయి. ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు, వారి కుటుంబ సభ్యులు చెప్తే తప్ప ఎంఏయూడీలో ఫైళ్లు క్లియర్ చేయడం లేదనే ఆరోపణలకు ప్రజావాణి సిఫార్సును తిరుగుటపాలో పంపడం బలాన్ని చేకూరుస్తుంది.

# రేవంత్ రెడ్డికి అర్జున్ వెంటనే క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పుకోలేదనటం హాస్యాస్పదమన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే ఇమేజ్ దెబ్బతిన్నదని అంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇక నుంచి బెనిఫిట్ షోలు ఉండవని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు.

మరోవైపు ఇదే అంశంపై పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా స్పందించారు. ప్రజా ప్రభుత్వంలో ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్ తెలిపారు. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సామాన్యులను కష్టపెడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని ప్రజలకు ధైర్యం, భరోసా కల్పించే ప్రయత్నం చేస్తే స్వాగితించాల్సింది పోయి, వెంటనే సినీ నటుడు అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని బలుమూరు వెంకట్ ప్రశ్నించారు.

సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై నటుడు అల్లు అర్జున్ ఇప్పటికైనా ఆత్మ పరిశీలన చేసుకుని అన్న మాటలు వెనక్కి తీసుకోవాలని బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఎవరు తప్పు చేసినా ప్రజా ప్రభుత్వంలో న్యాయం, ధర్మం వైపు అండగా నిలవాల్సిన బాధ్యత సీఎంకు ఉంటుందని అదే విషయాన్ని రేవంత్ రెడ్డి స్పష్టమైన వైఖరిని అసెంబ్లీ సమావేశాల్లో తెలియజేస్తే ఆ వెంటనే అర్జున్ మీడియా సమావేశం పెట్టడం సరిగాదని వెంకట్ మండి పడ్డారు.

సినీ ప్రముఖులు వ్యాపారం చేసుకుంటే తప్పులేదని, అదే సమయంలో మానవత్వంతో వ్యవహరించాల్సిన అవసరముందని అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ సూచనలు చేస్తే అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టవలసిన అవసరం ఏమొచ్చిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్, కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తుందని దానిలో భాగంగానే అల్లుఅర్జున్ సినిమాకు టికెట్ రేట్లు పెంచి ఆదుకున్న విషయాన్ని చామల గుర్తుచేశారు.

### అలా అనడం విడ్డూరంగా ఉంది :

‘సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన గురించి సీఎం వాస్తవాలు ప్రజలకు వెల్లడిస్తే హీరో అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టి ఎవరో రాసిచ్చిన నోట్ చదివి వెళ్లిపోయారు తప్ప, బాధ్యతగా వ్యవహరించలేదని’ చామల కిరణ్ కుమార్ తెలిపారు. అల్లు అర్జున్ ప్రజలకు ఏం సందేశం చెప్పాలనుకుంటున్నారో కనీస అవగహన లేకుండా ప్రవర్తిస్తున్నారని చామల విమర్శించారు. ప్రముఖులు భయటకు వెళ్లినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలగకుండా బాధ్యతగా ఉండాలని సీఎం రేవంత్ చెప్పినప్పుడు హీరోను టార్గెట్ చేస్తున్నారనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు హీరోలను రియల్ హీరోలుగా అనుకుంటారు కనుక నిజ జీవితంలోనూ సినీ హీరోలు సినిమాలోనే కాదు నిజ జీవితంలోనూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.



## 25న తెలంగాణకు ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్..

హైదరాబాద్,డిసెంబర్22(వార్త వేదిక సూర్య): ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తెలంగాణలో పర్యటించనున్నారు. ఈనెల 25న మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలో ఉన్న ఐసీఏఆర్ - కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించనున్నారు. అక్కడ సేంద్రియ విధా నంలో సాగు చేస్తున్న 500 మంది రైతులతో ఫేస్ టూ ఫేస్ సదస్సులో పాల్గొననున్నారు. అదే రోజు రాత్రి కన్హా శాంతివనంలో బస చేస్తారు. 26న ఉదయం ఢిల్లీకి తిరిగి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటనపై సీఎస్ శాంతికుమారి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉపరాష్ట్రపతి పర్యటనకు వివిధ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీజీపీ జితేందర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అర్జున్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి.. లేకపోతే తోలుతీస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

తిడితే రీల్స్ కట్ చేస్తామంటూ ఘాటుగా స్పందించారు. అల్లు అర్జున్ డబ్బు మదంతో పోలీసుల మీద అవాకులు చెవాకులు పేలుతున్నా రని, విచారణను ప్రభావితం చేసే విధంగా మాట్లాడు తున్నారని ఫైర్ అయ్యారు.

అల్లు అర్జున్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. లేదంటే తోలు తీస్తామన్నారు. సినిమా వాళ్ల బట్టలు ఊడ తీస్తామని, మీరు ఉన్నదే లీజు జాగాలో. జూబ్లీహిల్స్ ఏరి యాలో మీకు అంత పెట్టి డబ్బులు ఎక్కడివని విష్ణుమూర్తి ప్రశ్నించారు.

అప్పట్లో ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ఇండస్ట్రీ అభివృద్ధి కావాలని మీకు భూములు ఇచ్చారని, వాపు చూసి బలం అనుకోవదన్నారు. సినిమా వాళ్ల దాదాగిరి ఏంటీ? అని నిలదీశారు. ఇష్టమొచ్చినట్లు టికెట్ రేట్లు పెంచారని, ఇన్ని కోట్లు పెట్టి సినిమాలు తీయమని మేము బ్రతిమిలాడామా? అన్నారు. అసలు అల్లు అర్జున్ కి తెలంగాణలో ఆధార్ కార్డు ఉందా? అంటూ ప్రశ్నించారు.

పోలీస్ అధికారులు నాకు చెప్పలేదు అంటున్నావు. నీకు ఎందుకు చెప్పాలి. నువ్వు ఏమన్నా తీన్‌మార్ ఖాన్ అను కుంటున్నావా? నువ్వు మామూలు పౌరుడివి. నీకు ఆధార్ కార్డు ఆంధ్రలో ఉందా? తెలంగాణలో ఎక్కడ ఉందో కూడా తెలియదన్నారు. అసెంబ్లీలో నీవల్ల గంట సమయం పోయింది. నీ గురించి మేము ఎందుకు బాధపడాలన్నారు. తెలంగాణ సమాజం సౌమ్యులు కాబట్టి మీరు ఇంకా ఇక్కడ నాటకాలు చేస్తున్నారంటూ స్పందించారు.

మీడియాతో మాట్లాడిన విష్ణుమూర్తి ఇంకా ఏమన్నా రంటే.. ఒక సెలెబ్రిటీగా ఉన్న వ్యక్తి చట్టాల గురించి, తన పరిధి గురించి తెలుసుకోవాలి? అసలు ముద్దాయిగా ఉన్న వ్యక్తి ప్రెస్ మీట్ పెట్టొచ్చా? ఆ అధికారం ఉందా? ఆయన రిమాండ్ ఖైదీ. బెయిల్ పై బయట ఉన్నారు. ప్రెస్ మీట్ పెట్టే అధికారం ఆయనకు ఉందో లేదో నాకు తెలియదు. ఆయనకే తెలియాలి. తాను, దర్శకుడు సుకుమార్, మరొకరు కలిసి కొంత మొత్తం బాధిత కుటుంబానికి ఇవ్వాలనుకుంటు న్నట్టు చెప్పారు. ఈ చర్య పరోక్షంగా బాధితులను ప్రలోభానికి గురిచేసినట్టే అవుతుంది.

నిన్న ఆయన కళ్లలో నాకు ఎలాంటి పశ్చాత్తాపం కనిపించలేదు. ఈ పదిహేను రోజుల నుంచి సక్సెస్ మీట్ లు పెట్టుకోలేకపోతున్నాననే బాధే కనిపించింది తప్ప, ఆయనలో ఎలాంటి విచారం లేదు. ఆయన తన ఇంటిని ఒక ఫంక్షన్ హాల్ లాగా మార్చేసి వచ్చేవాళ్లు, పోయేవాళ్లతో ఆయన చాలా హ్యాపీగా గడిపేస్తున్నాడు.

చట్టం ఎప్పుడూ బాధితుల పక్షానే ఉంటుంది. మరి నువ్వు బాధితుడివా? ఏ రకంగా బాధితుడివి? బాగా పైసలు సంపాదించుకుని, లెక్కలు చూసుకుంటున్నావు. నీపై ఎవరైనా వ్యాఖ్యలు చేసినప్పుడు ప్రెస్ మీట్లు పెడుతున్నావు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే అల్లు అర్జున్ వర్సెస్ తెలంగాణ సర్కార్ అన్నట్టుగా తయారైంది. సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారం పై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేయగా, అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి బదులిచ్చారు.





# అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి

(మొదటి పేజీ తరువాయి)

ముట్టడించారు. ఇంటి గోడలు ఎక్కి రాళ్లు విసిరారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి కుటుంబాన్ని ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఇంటి లోపలికి వెళ్లేందుకు యత్నించగా అక్కడి సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రాళ్లు తగిలి ఇంటి ఆవరణలోని పూల కుండీలు ధ్వంసమయ్యాయి. రేవతి చావుకు అల్లు అర్జునే కారణమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. బన్నీ ఇంటి ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ క్రమంలో కొందరు ఇంట్లోకి దూసుకెళ్లేందుకు యత్నించగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని ఆందోళనకారులను అరెస్ట్ చేశారు. కాగా, నిరసన సమయంలో అల్లు అర్జున్ కుటుంబ సభ్యులెవరూ బయట కనిపించలేదు. విద్యార్థి సంఘాల ఆందోళనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బన్నీ ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.



## రాహుల్‌గాంధీకి సమన్లు జారీ చేసిన యూపీ కోర్టు

### వచ్చే ఏడాది జనవరి 7న హాజరుకావాలని పేర్కొన్న బరేలీ జిల్లా కోర్టు

న్యూఢిల్లీ,డిసెంబర్22(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీకి యూపీ కోర్టు సమన్లు జారీ చేసింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కులగణనపై ఆయన చేసిన వ్యాఖ్యలపై బరేలీ జిల్లా కోర్టు ఈ సమన్లు జారీ చేసినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ కులగణనపై చేసిన వ్యాఖ్యలు దేశంలో అంతర్యుద్ధానికి దారి తీసేలా ఉన్నాయి. అందుకే ఆ వ్యాఖ్యలపై మొదట ఎంపీ- ఎమ్మెల్యే కోర్టులో కేసు దాఖలు చేశాం. అక్కడ కేసు కేసును కొట్టివేశారు. దీంతో బరేలీ జిల్లా కోర్టును ఆశ్రయించాం. ఈ క్రమంలోనే కోర్టు రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరి 7న హాజరుకావాలని కోర్టు అందులో పేర్కొన్నదని పిటిషనర్ తెలిపారు.

## ఈసీ కొత్త రూల్స్!

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఇక నుంచి పోలింగ్‌కు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను, వెబ్‌కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. ఎన్నికల్లో పారదర్శకతకు ఇది విఘాతమని స్పష్టం చేసింది.

ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను శుక్రవారం కేంద్ర న్యాయశాఖ సవరించింది. ఈ సవరణకు ఓ కోర్టు కేసు కారణమని ఈసీతోపాటు న్యాయశాఖ వేర్వేరుగా వివరణ ఇచ్చాయి. కొత్త సవరణతో ఎలక్ట్రానిక్ రికార్డులు మినహా ఇతర పత్రాలు, డాక్యుమెంట్లు తనిఖీకి అందుబాటులో ఉంటాయి. పోలింగ్ బూత్‌లలోని సీసీ టీవీ కెమెరాల తనిఖీవల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతోందని, అందుకే నిషేధం విధించామని ఈసీ వర్గాలు వెల్లడించాయి.

ఈ ఫుటేజ్‌ను వినియోగించుకుని కృత్రిమ మేధ ద్వారా నకిలీ వీడియోలను తయారు చేస్తున్నారని తెలిపాయి. రూల్ 93కి సవరణ తర్వాతా అభ్యర్థులకు ఎలక్ట్రానిక్ రికార్డులు అందుబాటులో ఉంటాయని, కానీ ఇతరులు తనిఖీ చేయడానికి అనుమతి ఉండదని వివరించాయి. హరియాణా ఎన్నికలకు సంబంధించిన అన్ని రికార్డులను మహమ్మద్ ప్రాచా అనే వ్యక్తికి షేర్ చేయాలని ఇటీవల పంజాబ్ అండ్ హరియాణా హైకోర్టు ఆదేశించింది. రూల్ 93 (2)లో పత్రాలు, డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ రికార్డులనే విభజన లేనందున అన్ని రికార్డులను ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే దీనిని ఈసీ వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిబంధనలకు సవరణ చేసింది.

### ఈసీ ఎందుకు భయపడుతోంది కాంగ్రెస్

అయితే ఎన్నికల నిబంధనను మార్చడంపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పారదర్శకతకు ఈసీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించింది. ఈ సవరణను న్యాయపరంగా సవాలు చేస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ శనివారం స్పష్టం చేశారు. కోర్టు తీర్పును పాటించాల్సిన ఈసీ, అందుకు విరుద్ధంగా నిబంధనలకు సవరణ చేయడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.

## రేవంత్.. రేవతి చావులో నీ పాత్ర లేదా?

- ఏమైనా సైకోలాజికల్ ప్రాబ్లమ్ ఉందా?
- బెనిఫిట్స్ షోస్‌కి పర్మిషన్ ఇచ్చిందే నువ్వు.
- ముఖ్యమంత్రి ఎక్స్‌గ్రేషియా ఎందుకు ఇవ్వడు?
- బీఆర్ఎస్ నేతలు డాక్టర్ దాసోజు శ్రవణ్, పొన్నాల లక్ష్మయ్య

హైదరాబాద్,డిసెంబర్22(వార్త వేదిక సూర్య): అసెంబ్లీ అనేది పవిత్రమైన ప్రజాస్వామ్య దేవా లయం. న్యాయం, ధర్మం, రాజ్యాంగ నిబద్ధత ఉట్టిపడే విధంగా ఆదర్శవంతంగా ఉండాలి. ప్రజాస్వామ్య దేవాల యంలో నిలబడి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యన్ని ఖూనీ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రైతు భరోసా అందక రుణమాఫీ కాకపోవడంతో అన్నమో రామచంద్ర అని రైతులు అంటున్నారు.

నిరుద్యోగ అంశం పైన చర్చ లేదు. బిసి లు, ఎస్ సి, ఎస్ టి లు అందరూ బాధపడుతున్న సమయం. అదానీ లాంటి దోపిడీదారుల పైన చర్చలేదు. గురుకులాలు విద్యార్థులు పైన లోతైన చర్చ లేదు. తాను చెప్పిందే వేదం అన్నట్టు రేవంత్ రెడ్డి నడుస్తున్నాడు.లగచర్ల అంశం పైన చర్చలేదు.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ఏమైనా చరమగీతం పాడారా ? కోర్ట్ లో ఉన్న విషయాలను అసెంబ్లీ లో చర్చ ఎలా చేస్తారు? అల్లు అర్జున్ పైన ఏ కుట్ర ఉందో తెలియడం లేదు. అల్లు అర్జున్‌ని లొంగదీసుకోవాలని చూస్తున్నారు. భార్య చనిపోయిన భర్త బాధ, బిడ్డ ఆసుపత్రిలో ఉన్న బాధను అర్థం చేసుకోగలం. ఒక్క రూపాయ ఎక్స్ గ్రేషియా ఇవ్వడానికి ఎందుకు ముందుకు రావడం లేదు రేవంత్ రెడ్డి చెప్పు.

అంత మొసలి కన్నీరు కారుస్తున్న ముఖ్యమంత్రి ఎక్స్ గ్రేషియా ఎందుకు ఇవ్వడు? ప్రైవేట్ ఫౌండేషన్ నుంచి కోమటిరెడ్డి సహాయం ఎలా ఇస్తారు? నువ్వు ఎందుకు ఇవ్వవు చెప్పు రేవంత్ రెడ్డి? రేవతి చావులో నీ పాత్ర లేదా? బెనిఫిట్స్ షోస్‌కి పర్మిషన్ ఇచ్చిందే నువ్వు.

రేవతి ప్రాణాలను కాపాడలేని వాడివినువ్వు. రేవంత్ రెడ్డి చట్టానికి విరుద్ధంగా మాట్లాడిండు.

గంట గంటన్నర సేపు మాట్లాడినవు అల్లు అర్జున్ అంశం, ఒక్క వ్యక్తిని తూలనాడడం కోసం సభలో మాట్లాడతావు. దీని



వలన కోటి వరకు ఖర్చు అవుతుంది. దురదృష్టకర సంఘటన అని చాలా హుందాగా చెప్పాడు అల్లు అర్జున్. ఆ కుటుం బాన్ని ఆధుకుంటానని చెప్పారు.

రూల్స్ కి విరుద్ధంగా చర్చ జరిపారు. సినిమా ఇండస్ట్రీ ని ఎందుకు టార్గెట్ చేస్తున్నారు? ఏమైనా సైకోలాజికల్ ప్రాబ్లమ్ ఉందా? అసెంబ్లీ లో పనికిరాని మాటలు ఎందుకు మాట్లాడుతున్నావు? లగ చర్ల విషయంలో తప్పుదారి పట్టిస్తున్నావు. ఫ్యూడిలిజంతో నడుస్తున్నావు రేవంత్ రెడ్డి. నువ్వు ఓడిపోయాన చోటనే నిన్ను గెలిపించిన బిడ్డలు రేవంత్ రెడ్డి.

రైతు బిడ్డలను జైలు పెట్టినావు. కోర్ట్‌లో ఉన్న అంశాన్ని నువ్వు ఎలా డిసైడ్ చేస్తావు, అసెంబ్లీలో ఎలా మాట్లాడాతావు? అన్ని అబాద్దాలు ఆడుతున్నావు రేవంత్ రెడ్డి. అప్పుల విష యంలో కూడా సభలో అబద్దాలు ఆడుతున్నారు. ప్రజలను పక్కాదారి పట్టిస్తున్నారు, ప్రజాస్వామ్యన్ని గౌరవించు. కేటీఆర్ పైన ఫార్ములా ఈ రేస్ పైన కేసు పెట్టడం జరిగింది, దీని పైన చర్చ పెట్టండి అని కేటీఆర్ స్పీకర్ ని అడిగారు.

కానీ సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసు కోర్ట్‌లో ఉంది అని చర్చ చేయలేం అని చెప్పారు. లగ చర్ల, అల్లు అర్జున్ కేసు కోర్ట్ లో లేదా, మరి వీటిపైన ఎలా డిసైడ్ చేస్తావు? హైడ్రా విషయంలో ఒక్క బడా బాబుదైనా ఇల్లు కూల్చినవా రేవంత్ రెడ్డి?మళ్ళీ వెంటనే హైడ్రాకమిషనర్ కట్టిన ఇండ్లు కూలగొట్టం అంటాడు. అల్లు అర్జున్‌ని జైల్లో పెట్టిన ... కేటీఆర్‌ని పెట్టలేనా అని ఒక్క చిల్లర ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నాడు. ప్రెస్ మీట్‌లో బీఆర్ఎస్ నేత ఫయాజ్ కూడా పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**- చామకూర రాజు**

**ఎల్ బి నగర్, 22 డిసెంబర్ వార్త వేదిక సూర్య:** భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు డిమాండ్ చేశారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్బీనగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా హెూంమంత్రి పదవిలో కొనసాగుతున్న అమిత్ షా అంబేద్కర్ ను అగ్రకుల ఆధిపత్య అహంకార దోరణిలో అవహేళన చేశారని ఇది యావత్ భారత ప్రజాస్వామ్యవాదానికి విరుద్ధ మన్నారు. తక్షణమే కేంద్ర హెూంమంత్రిగా అమిత్ షాను తొలగించకపోతే దేశవ్యాప్తంగా బిసి ఎస్సి, ఎస్టిలు అంతా కలిసి ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి కేవీ గౌడ్, జాతీయ స్పోక్స్ పర్సన్ వేముల కొండల్ గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాలస్వామి, తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గోర శ్యాంసుందర్ గౌడ్, పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.







## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్
# శ్రీనివాస్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ కమిటీ అధ్యక్ష పదవికి నాగేష్, మురళీలు పోటీపడ్డారు. మొత్తం 183 మంది ఓటర్లు ఉండగా అందరూ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఇందులో నాగేష్ కు 112 ఓట్లు రాగా మురళికి 69 ఓట్లు వచ్చాయి. 43 ఓట్ల మెజారిటీతో నాగేష్ గెలుపొందారని ఎన్నికల నిర్వహణ అధికారులు రాజగోపాలచార్యులు, బాలసుబ్ర మణ్యం, శ్రీనివాసులు ప్రకటించారు.

ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు నాగేష్ మాట్లాడుతూ.. కాలనీలోని పెద్దలు, పాత కార్యవర్గ సభ్యుల సలహాలు సూచనలతో పని చేస్తామన్నారు. కాలనీ సమస్యలను అధికారులు పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని వివరించారు.

ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శి ఎం యాదయ్య, కోశాధికారి జగదీష్, ఉపాధ్యక్షులు ఎం కిరణ్, సత్య రెడ్డి, సంయుక్త కార్యదర్శి అవినాష్, శ్రీనివాస్, అసిస్టెంట్ కోశాధికారి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విక్రమ్ సింగ్, విశ్వనాథ్, ఆడిటర్ కృష్ణ, సభ్యులు విజయ కుమార్, యాకయ్య, రత్నాకర్, వేణుగోపాల్, గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, మహేష్, జ్యోతిర్మయి, నరేందర్, ఆర్గనైజింగ్ సభ్యులు శాం సింగ్, పద్మజ, మాధురి, లావణ్య, అక్షయ, జయశ్రీ, మౌనిక, స్రవంతి, రజిని, మాధురి, సలహాదారులు రాజగోపాలాచార్యులు,కే కృష్ణారెడ్డి, శ్రీనివాస్, సురేందర్లు ఎన్నికయ్యారు.





## డైమండ్ చెస్ అకాడమి వారి ఆధ్వర్యంలో అండర్ -19
# ఉమ్మడి నల్గొండ జిల్లా చెస్ టోర్నమెంట్

**మిర్యాలగూడ డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):** మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం ఐ ఎం ఏ కార్యాలయం నందు డైమండ్ చెస్ అకాడమి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ -19 ఉమ్మడి నల్గొండ జిల్లా చెస్ టోర్నమెంట్ ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నిర్వాహకులతో కలసి చెస్ ఆడారు..అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలు చెస్ క్రీడలు ఆడటం వలన పిల్లల మేధస్సు మెరుగుపడటంతో పాటు మానసికంగా బలంగా తయారు అవుతారు అన్నారు చెస్ క్రీడలు నిత్యం ఆడుతుండటం వలన చదరంగంలోని ఆటుపోట్లనే కాదు జీవితంలో వచ్చే ఆటుపోట్లను కూడా తట్టుకునేలా ప్రణాళికలు రూపొందించే మేధస్సు కూడా పెంపొందుతుంది అని అన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించాలి అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సి ఎమ్ కప్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు అని అన్నారు. పిల్లలను ప్రోత్సహిస్తున్న వారి తల్లితండ్రులను అభినందించారు.. అలాగే నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# సిపిఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శిగా జాజాల రుద్రకుమార్

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అన్నారు. రాజేంద్రనగర్ మండల సిపిఎం పార్టీ మండల మహాసభ సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సభను సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల రెండవ మహాసభ కామ్రేడ్ బి చిట్టెమ్మ ప్రాంగణం పేరుతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాటేదాన్ చౌరస్తా నుంచి సిఐటియు కార్యాలయం వరకు కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో ఆటలాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు చేయాలన్నారు. దీంతో పాటు పెట్టుబడిదారులు కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేద ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన తీరుతో ప్రజలు విసిగిపోయి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. అనంతరం రాజేంద్రనగర్ మండల సిపిఎం పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ మండల కార్యదర్శిగా జాజాల రుద్రకుమార్, ఎన్నిక కాగా 11 మందితో కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా జిఎం కురుమయ్య, జీఎం గట్టయ్య, ఎస్ రామ్మోహన్రావు, ఎన్ జంగయ్య, ఎస్ మోహన్, భాస్కర్, కాలే రాజు, స్వామి, సువార్త, మణెమ్మలను ఎన్నుకున్నారు.







# సనాతన ఎంట్రప్రెన్యూర్స్ అసోసియేషన్ 2025 డైరీ ఆవిష్కరణ

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** సనాతన ఎంట్రప్రెన్యూర్స్ అసోసియేషన్ (ఎస్ఈఏ) యొక్క 7వ వార్షిక వ్యవస్థాపకత, యువజన సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ గవర్నమెంట్ సలహా దారులు హర్కర వేణు గోపాల్ రావు, మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్ర రావు, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి హాజరై 2025 డైరీని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎస్ఈఏ చైర్మన్ నరేంద్ర కుమార్ కామరాజు మాట్లాడుతూ.. 2018లో స్థాపించబడిన బ్రాహ్మణ అసోసియేషన్ వ్యాపార నిపుణులు, వ్యాపారవేత్తలను ఒకచోట చేర్చేందుకు ఏకీకృత వేదికను రూపొందించే దృక్పథంతో పుట్టిందన్నారు. తమ ప్రాథమిక లక్ష్యం సహకారాన్ని ప్రోత్సహించడానికి, వృద్ధికి అవకాశాలను అందించడానికి, తమలోని బంధాలను బలోపేతం చేయడానికి అని తెలిపారు. అనంతరం ఎస్ఈఏ వ్యవస్థాపకుడు అమృత ముళ్ళపూడి మాట్లాడారు. సనాతన వ్యవస్థాపకుల బ్రాహ్మణ సంఘం కేవలం ఒక సంస్థ కాదు ఇది వ్యాపారవేత్తలు, నిపుణులను వారి అత్యున్నత సామర్థ్యాన్ని సాధించడానికి శక్తివంతం చేయడానికి ఉద్దేశించిన ఉద్యమం అన్నారు.

ఈ సంవత్సరం కన్వెన్షన్ థీమ్, "365 రోజుల కాబోయే వ్యాపార ప్రయాణం", సంప్రదాయ జ్ఞానాన్ని ఉపయోగించడంపై దృష్టి పెడుతుందన్నారు. వ్యాపారంలో ఆధునిక సవాళ్లను నావిగేట్ చేయండి, మా వారసత్వం పారిశ్రా మికవేత్తలు, నిపుణులకు స్ఫూర్తి నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈఏ జాతీయ అధ్యక్షుడు నరేంద్ర కుమార్ కామరాజ్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ ఎస్ఈఏ దంటు అనంతరాయ శర్మ, ప్రదీప్ కుమార్, ఎస్ఈఏ జాతీయ అధ్యక్షుడు సత్యం శ్రీరంగం, ఎస్ఈఏ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్‌సీ మూర్తి, ఉపాధ్యక్షులు జీ రవి కుమార్, కోశాధికారి ఆదిరాజు మురళీధర్, వీ రామసుబ్రహ్మణ్యం, వెల్లాల అనురాధ, జాతీయ ప్రధాన కార్యదర్శి మహిళా విభాగం ఉమా పెరి, మహిళా విభాగం ఉపాధ్యక్షులు శిరీషా పుల్లె, ప్రధాన కార్యదర్శి టీఎస్ మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.




# కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**- యాదగిరి, డప్పు ప్రవీణ్ కుమార్‌లు**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా నేటికీ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని సిఐటియు గండిపేట్ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి లు అన్నారు. ఈ మేరకు గండిపేట మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో 65 వేల మంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారని అన్నారు.

వారి సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమని అన్నారు. పనిచేస్తున్న సమయంలో ప్రమాదాలు జరిగినా ఎవరు పట్టించు కోవడం లేదన్నారు. కార్మికులకు రెండవ పీఆర్సీలో రూ.26వేల వేతనం, మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలు అమలు చేయాలన్నారు.

అంతేకాకుండా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్లు సురేష్, సుభాష్, జగన్, రామాంజనేయులు, నవీన్, నరేందర్, రాము, లక్ష్మీనారాయణ, కార్మికురాలు భారతమ్మ, అంజమ్మ, పార్వ తమ్మ, స్వరూప, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.







## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్
# అవార్డు అందుకున్న స్వామి

**ఎల్ బి నగర్, 22డిసెంబర్ వార్త వేదిక సూర్య:** తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి సకల కళా ప్రదర్శనలు ద్వారా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును ఎల్బీనగర్ కు చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రుద్రాల స్వామి అందుకున్నారు. ఈమేరకు ఆదివారం విజయ వాడలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ఛైర్మెన్ మురళీకృష్ణ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.



# కాలనీలో సమస్యలు పరిష్కరిస్తా..

**ఎల్ బి నగర్, 22డిసెంబర్ వార్త వేదిక సూర్య:** డివిజన్ లోని ప్రతి కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్‌లోని ఎన్‌జీవోస్ కాలనీలలో రూ.78 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు.



ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, కాలనీ ప్రతినిధులు పంపన వెంకటేశ్వర్లు, సోమయాజులు, శ్యాం కుమార్, ఆనంద్, వర్ధిని, భాగ్య, సిద్దార్థ ,గౌతమ్ నాయకులు శరత్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, జైపాల్ రెడ్డి,రవిశంకర్,శివ శంకర్ గౌడ్, పిట్టా శ్రీనివాస్ రెడ్డి,కామేష్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి

**- వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి లు**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి లు అన్నారు. ఆదివారం ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో లిటిల్ ఐస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కిడ్స్ కార్నివాల్ ను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నప్పటినుంచి కంటి ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, గంగా ధర్ తదితరులు పాల్గొన్నారు







## నాగారం పాలకవర్గం ఆధ్వర్యంలో
# వైభవంగా నాగారం శ్రీ శ్రీ పెరుమాళ్ ప్రసన్నాంజేయ స్వామి దేవాలయ నవగ్రహ ప్రతిష్ఠ

**డిసెంబర్ 22 మేడ్చల్ నాగారం వార్త వేదిక సూర్య న్యూస్ ప్రతినిధి**

నాగారం మున్సిపల్ లోని శివశక్తి కాలనీలోని శ్రీ శ్రీ పెరుమాళ్ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన వేద పండితుల ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ రామానంద ప్రభు జి సాయి దానం ఆశ్రమం, శ్రీ శ్రీ పరమహంస పరివ్రాజకాచర్య, నాగారం చైర్మన్ శ్రీ కౌకుంట్ల చంద్రారెడ్డి , కౌన్సిలర్ శ్రీ సుమిత్ర సురేష్ ,కౌన్సిలర్ అన్నారాజు శ్రీనివాస్, రవి శంకర్, బి ఎం ఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు,శ్రీ మల్లారెడ్డి, జెడ్ పి టి సి, శివానంద విహెచ్పి గోరక్ష ప్రముఖ, వంగల మధుకర్ రెడ్డి, చైర్మన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు,నాగారం మున్సిపల్ బిజెపి జనరల్ సెక్రెటరీ రామక్కపేట రవీందర్ రెడ్డి, మున్సిపల్ బిజెపి ఉపాధ్యక్షులు పీసరి పవన్ కుమార్, దుర్గం శివ సంతోష్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చంద్ర రెడ్డి, మాట్లాడుతూ సనాతన ధర్మం యొక్క విశిష్టతని గూర్చి చెప్పడం జరిగింది.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# పల్లెలే ఈ దేశానికి పట్టుకొమ్మలు...

## - రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా ఆటోగ్రాఫ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు శాఖ, సినిమా ఆటోగ్రఫి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిసిపి రాజేష్ చంద్ర, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి తో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పోరేట్ల ఆగమనం వల్ల ఈ దేశంలో ఇప్పటికే "సగం పల్లెటూళ్లు.. పల్లెదనం కోల్పోయి







వట్టి ఊర్లుగా మిగిలియాయి..

ఇవ్వాల మీరు 10 రాష్ట్రాల్లో ఎరువులు, మందులు లేకుండా సేంద్రియ వ్యవసాయం చేసే 115 ఉత్తమ రైతుల జంటలకు పుడమీ పుత్ర అవార్డులు అందడం అభినందనీయమన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనిచేసే 35 మంది అధికారులకు, శాస్త్రవేత్తలకు, జర్నలిస్టులకు కిసాన్ సేవా రత్న అవార్డులు ఇవ్వడం చాలా సంతోషం అన్ని అన్నారు.ఒకప్పుడు సాగు అంటే సంతోషం..ఇవ్వాల సంక్షోభం అన్ని హితవు వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం రైతన్న బ్రతుకు బాగు చేయాలని 25 లక్షల మంది రైతులకు సంబంధించిన 2 లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేపట్టిందన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవుత్వం అండగా




ఉంటుందన్నారు. అసెంబ్లీలో జరిగిన రైతు భరోసా చర్చలోనూ నేను భూమి ఉండాలే, రైతు ఉండాలే.. "రైతు అడక్కునేలా కాకుండా హక్కుగా భరోసా ఇవ్వాలని ప్రతిపాదించానన్నారు. సంక్రాంతికి ప్రభుత్వం రైతు భరోసా వేయ్యడానికి అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. రైతుల విషయలో ఎక్కడ కూడా అసంతృప్తి కాకుండా చూస్తామన్నారు. ఈ ముప్పై యేండ్ల పారిశ్రామికీకరణ వల్ల మూసీ కాలుష్యమై నల్లగొండను చంపేస్తుంటే ఒక్కోరైతు పడుతున్న బాధ మాటల్లో చెప్పేది కాదని దానికి అనుగుణంగా

ఫ్లోరైడ్‌ను శాశ్వతంగ తరిమేసేందుకు SLBC, రసాయనాలతో నిండి క్యాన్సర్లకు కారణమవుతున్న మూసీని శుద్ధీకరణ చేసేందుకు పూనుకున్నామని అన్నారు. రైతులంతా ధైర్యంగా వ్యవసాయం చేసుకునేలా చర్యలు చేపడుతామని అన్నారు. పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాలువ కూడా త్వరలో పూర్తి అవుతుందన్నారు.

మల్లన్న సాగర్, కొండపోచమ్మ నుంచి బస్వాపూర్, గంధమల్ల ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చి జిల్లా సస్యశ్యామలం చేస్తామని మంత్రి అన్నారు.

అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ స్పేర్ ను సందర్శించి నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని జెండా ఊపి మంత్రి కోమటిరెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో

వ్యవసాయ, రైతు సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ కోదండ రెడ్డి,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,జ, యాదగిరిగుట్ట ఏసిపి రమేష్, యాదగిరిగుట్ట , భువనగిరి మున్సిపల్ చైర్మన్లు సుధ హేమెందర్ గౌడ్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ నరేష్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తపాసుపల్లి నీళ్లను మళ్ళించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు

# కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు





**ఆత్మకూరు ఎం: డిసెంబర్ 23 వార్త వేదిక సూర్య:** బిక్కేరు వాగు ద్వారా ఆత్మకూరు మండల వీర్ల చెరువు, బిక్కెరు వాగు కు వస్తున్న తపాసుపల్లి నీళ్ళ ప్రవాహాన్ని పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడే నగేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సరైన వర్షాలు లేక ఆందోళన చెందుతున్న అన్నదాతల ఆశలను చిగురింపచేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య మరియు ప్రతి సంవత్సరం వీర్ల చెరువులోకి భిక్కేరు వాగు ద్వారా పై నుండి వచ్చే నీళ్లు ఆత్మకూరు వీర్ల చెరువులోకి రావడానికి కంప చెట్లు తొలగించి, పూడిక తీతకు కృషి చేసిన స్థానిక ఆత్మకూరు శిలోనిబావి కామునిగుడెం ఉపాధిహామీ మహిళా కూలీలకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మూడు రోజులలో వీర్ల చెరువు కత్వ పోయడం జరుగుతుంది అని దాంతో పరిసర రైతుల బావులు, బోర్లు భూ గర్భ జలాలు నిండడం వచ్చే పంట కాలంలో రైతులకు సమృద్ధి నీళ్ళు అందుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు . మండల కేంద్రము తో పాటు బిక్కెరు వాగు పరివాహక ప్రాంతాలు అయిన రాయిపల్లి ఆత్మకూరు మొరిపిరాల కొరటికల్ కాముని గూడెం పల్లెపహాడ్ రహీంఖాన్ పేట గ్రామాలను తపాసుపల్లి నీళ్ళతో తడపడం రైతులను సంతోషపరచడం శుభ పరిణామం అన్నారు.

ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశంగౌడ్ మండల మత్స్య శాఖ అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, నాయకులు పాశం అనంత రెడ్డి, యెలగందుల సైదులు, శ్రీను, తవిటి వెంకటేశ్వర్లు, ఎలిమినేటి మురళి, నాతి స్వామి, రంగ శ్రీను, బాసాని శంకర్, వెల్మకన్న నరసింహ, రంగ శ్రీకాంత్, ఎలిమినేటి స్వామి, తిరుమల్,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు

# గడ్డమీది నర్సయ్య గౌడ్ పార్థివ దేహానికి ఘన నివాళులు: సుద్దాల గ్రామం

**యాదగిరిగుట్ట వార్త వేదిక డిసెంబర్ 22:** ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా సుద్దాల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధులు గడ్డమీది నర్సయ్య గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి తుది శ్వాసను విడిచారు ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సుద్దాల గ్రామ తరపున నాయకులు వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు



మాట్లాడుతూ వారి యొక్క సేవలు ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ సాధనలోను మరియు అప్పటి టిఆర్ఎస్ ఎంతగానో ఉపయోగపడ్డాయి వారి లేని లోటు తీర్చలేనిదని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు చేసిన కృషిని పలువురు గుర్తు చేసుకున్నారు కామ్రేడ్ గడ్డమీది నర్సయ్య గౌడ్ సుద్దాల హనుమంతు తో కలిసి పలు కార్యక్రమాలు నిర్వహించేవారు ఆ రోజులలో సింధు యక్షగానం బాగోత కార్యక్రమాలు చురుగ్గా పాల్గొని ప్రేక్షకుల మండల పొందేవారు అని తెలిపారు.

ఆ రోజుల్లో గౌడ పురాణంలో శ్రీశ్రీశ్రీ సురమాంబ కంఠమహే శ్వరున బాగోతం కార్యక్రమాల్లో అద్భుతమైన ప్రదర్శన లిస్టు ఒకా నొక సందర్భంలో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ కన్నీరు పెట్టుకునే అంత రీతిలో వారు నవరసాలను పండిస్తూ అచ్చం సురబాంబ దేవి పాత్రధారణలో ప్రేక్షకులనుంచి సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు.

## మున్నిమనుమడ్లు సమక్షంలో ముత్తాతమ్మ

# పుట్టినరోజు వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా. వార్త్య వేదిక సూర్య డిసెంబర్ 22:** ఆదివారం పండుగ వాతావరణంగా బత్తిని నర్సమ్మ గౌడ్ 99వ జన్మదిన వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా సుద్దాల గ్రామంలో బత్తిని నర్సమ్మ గౌడ్ 99 వ సంవత్సర జన్మదిన వేడుకలు మున్నిమనుమడ్లు సమక్షంలో ఘనంగా




జరిగాయి ముత్తాతమ్మ 99వ జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యులు ముగ్గురు కుమారులు బత్తినీ రాజాలు గౌడ్ మల్లేష్ గౌడ్ మరియు కిషన్ గౌడ్ ముగ్గురు కుమార్తెలు వారి యొక్క మున్నిమానుమడ్లు మనుమండ్ల సమక్షంలో అపురూప దృశ్యాలు కనిపించాయి

ఈ సందర్భంగా బత్తిని నర్సమ్మ గౌడ్ తన చిన్ననాటి నుండి అనుభవించిన కష్టసుఖాలను కుటుంబ సభ్యులతో పంచుకున్నారు నేటి తరం పిల్లలు ఆరోగ్యం పట్ల అలవాట్ల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని సమయానికి అను కూలంగా అలవాట్లను మలుచుకోవాలని మంచి శు ద్ధమైన ఆహారాన్ని సరిపడా నీటిని సమయానికి అనుకూలంగా తీసుకోవాలని ఉదయాన్నే ఐదు గంటలకు నిద్ర లేచి శరీరానికి తగిన వ్యాయామాన్నియాలని మంచి అలవాట్లను అలవర్చుకోవాలని తెలియపరిచారు అదే కాకుండా వారు చిన్నతనం నుండి ఎదుర్కొన్న సమస్యలను సంతోషకరమైన విషయాలను కుటుంబ సభ్యులతో పంచుకొని భావోద్వేదాన్ని వ్యక్తం చేశారు ఈ 99 వ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యుల నడుమ చేసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ బత్తిని నర్సమ్మ గౌడ్ వారి జీవన విధానం మాకు ఆదర్శమని వారు చూపిన మార్గంలో మసులుకుంటామని మా యొక్క అభివృద్ధిలో వారి పాత్ర చాలా గొప్పదని తెలియపరుస్తూ సంతోషాన్ని వ్యక్తం పరిచారు.



# సిసి రోడ్లు ప్రారంభం మాజీ ఎంపీపీ

**సంస్థాన్‌నారాయణపురం (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలో గంగపుత్ర కాలనీ, అంబేద్కర్ కాలనీ, ల లో డి ఎం ఎఫ్ నిధులతో సిసి రోడ్లను ప్రారంభించిన మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి ప్రేమ్చందర్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ప్రజా పాలనలో ప్రజలకు అనుగుణంగా అనేక సామాజిక సంక్షేమ పథకాలు అందించుటకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం, ఇలాంటి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతున్నదని చెప్పారు . ఎమ్మెల్యే సహకారంతో సాగు జలాలు విద్యుత్ రోడ్లు విద్య ఆరోగ్యం అందించే విధంగా కృషి జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కారంటోతు శ్రీనివాస్ నాయక్,డి సి సి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,మండల నాయకులు ఉప్పల లింగస్వామి, మాజీ సర్పంచ్ కొన్ రేడ్డి నరసింహ, ఉపరాబోయిన యాదయ్య, బొమ్మరపోయిన రవికుమార్,రాచకొండ రమేష్ బాబు ,అందే యాదయ్య,చిలువేరు అంజయ్య, గునిగంటి రాజు,యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పల నాగరాజు, సిగం కృష్ణ,అబ్బానాగోని వంశీ,ఇటికల రామకృష్ణ,రాస మల్ల గాలయ్య,గంగన్న బోయిన వెంకయ్య,రాసమల్ల వెంకటయ్య, తదితరులు పాల్గొనారు.






## గడ్డమీది నర్సయ్యకు ఘన నివాళులు

**గుండాల వార్త వేదిక సూర్య డిసెంబర్ 22:** గడ్డమీది నర్సయ్య నిన్న సాయంత్రం స్వగ్రామం సుద్దాలలో తుది శ్వాస విడిచారు అతని కృషి మరువలేనిదని సుద్దాల టి ఆర్ యెస్ పార్టీ గ్రామశాఖ సభ్యులు అన్నారు.ఆయన అకాల మరణం టి ఆర్ యెస్ పార్టీ శ్రేణులను తీవ్ర దిగ్భ్రాంతి గురిచేసిందని వారి సేవలు గుర్తు చేసుకున్నారు. గుండాల మండలం సుద్దాల గ్రామంలో గడ్డమీది నర్సయ్య అకాల మరణం పొందగా వారి స్వగృహము నందు పార్థివదేహంపై సుద్దాల గ్రామ వాసులు నివాళులు అర్పించారు. వారి అకాల మరణం విషాదకరం అని అతని ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.అని శోకసముద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని వేడుకుంటూ వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలుపుతూ,మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సుద్దాల టిఆర్ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి మొగిలాల్,కరుడుగట్టిన టి ఆర్ యెస్ సీనియర్ నాయకులు గడ్డమీది పరిశురాములు,అలియాస్ కేసీఆర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మిరాల కుమార్ ,మిరాల ఐలయ్య,యూత్ నాయకులు గడ్డమీది మహెూదయ్ గౌడ్,యమగాని వెంకటేష్ గౌడ్ ,తోటకురి మల్లెష్ ,సోమయ్య,యాదగిరి,తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సాధన హైస్కూల్లో ఘనంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య):** ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి కార్యక్రమాన్ని స్థానిక సాధన హైస్కూల్లో విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ జిట్టా ధనపు రెడ్డి రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితం ఉదయం లేచిన నుండి సాయంత్రం పడుకునే వరకు ప్రతి పని గణితంతో ముడిపడి ఉందని




విద్యార్థులకు వివరించారు. గణిత మేళలో విద్యార్థులు తయారుచేసిన గణిత నమూనాలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు రామానుజన్ నెంబర్ 1729 ఆకారంలో అమరి అందరినీ ఆలరించారు. అనంతరం ప్రిన్సిపాల్ జిట్టా సంగీత ధనాపరెడ్డి గణిత క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులైన మలిపెద్ది వెంకటరెడ్డి, పుట్టరవి, అలకొండ స్వప్న, షాయినీలను శాలువలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు

# రక్తదానం ప్రాణదానం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 22, (వార్త వేదిక సూర్య):** రక్తదానం ప్రాణదానంతో సమానమని మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి అన్నారు . ఆదివారం పట్టణ కేంద్రంలోని మహమ్మాయి కాలనీలో ఎం ఎం యూత్



ఆధ్వర్యంన రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ సమాజ సేవలో స్వచ్ఛంద యువజన సంఘాలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎం యువజన సంఘం అధ్యక్షుడు అల్లి ఉదయ్ కిషోర్, గౌరవ అధ్యక్షులు భోగ భాను ప్రకాష్ , ఉపాధ్యక్షుడు బాలిని ధనుంజయ్ , ప్రధాన కార్యదర్శి చిట్టిపోలు మహేష్, నాయకులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ... గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూరం వార్త వేదిక సూర్య న్యూస్:** మండల కేంద్రానికి చెందిన శికిలమెట్ల రాములు- మంగమ్మ దంపతుల ఏకైక కుమార్తె హేమలత- మధుసూదన్ గార్లను గృహమునందు నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, ఉప్పల లింగస్వామి ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,రాచకొండ రమేష్ బాబు, చిలివేరు అంజయ్య, గునిగంటి రాజు, యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి ఉప్పల నాగరాజు, సింగం కృష్ణ, అబ్బన గోని వంశీ,శికిలామెట్ల శివప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## సిపిఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ**



రామన్నపేట :డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య): సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లగొండలోని ఎంజి కళాశాల మైదానంలో ఈనెల 30న నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ పిలుపు నిచ్చారు. ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అలుపెరుగని ఉద్యమం చేసిన పార్టీ సిపిఐ అని, ఫ్యూడల్ వ్యవస్థ విముక్తి కొరకు, పీడిత వర్గాల విముక్తి కోసం అనేకమంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేశారని అన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి దాదాపు 4500 మంది తెలంగాణ కొరకు అమరులైనారని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూరం (వార్త వేదిక సూర్య): మండల కేంద్రానికి చెందిన జక్కల గంగరాజు యాదవ్- లక్ష్మమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్ యాదవ్- స్వప్న దంపతుల వివాహం ధనలక్ష్మి ఫంక్షన్ హాల్



మునుగోడు లో వారి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,చిలువేరు అంజయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, రాచకొండ రమేష్ బాబు, గునిగంటి రాజు,రాచకొండ లక్ష్మణ్, అందె నరేష్ యాదవ్,గుండమల్ల మల్లేష్,యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శిలు ఉప్పల నాగరాజు,కొండ నవీన్ గౌడ్ దితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

రామన్నపేట, డిసెంబర్ 22 ( వార్తా వేదిక సూర్య): తెలంగాణ ఉద్యమకారులకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి ఓంకార్ భవన్ లో ఆదివారం తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆధ్వర్యంలో ఆటపాట కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి




అధ్యక్షత వహించిన కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డోలకు యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తానా యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రపుల్ల రాంరెడ్డి, కోశాధికారి చంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ వివిధ జిల్లాల కళాకారులు ఉద్యమకారులు హాజరైనారు.

## శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

చౌటుప్పల్,డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్‌లో ఉన్న శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఆదివారం అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో 32వ రోజు అన్నదానం అనసూయ యాదగిరి దంపతులు నర్సింహా చందన -నిఖిత-నిహాల్, కందగట్ల కృష్ణ జ్యోతి దంపతుల పెళ్లిరోజు అన్నప్రసాదం నిర్వహించారు. వారికి వారి కుటుంబానికి అష్ట ఐశ్వర్యాలు ఆయారు



ఆరోగ్యాలు ప్రసాదించాలి కోరుతూ అయ్యప్ప స్వామినీ మనసారా కోరు కుంటున్నాం ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వాహకులు తొర్పునురి నరసింహ గౌడ్ సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్



చెవగొని మహేష్ గౌడ్ సౌవ్వాజు మల్లేష్ చారి కళ్లెం నాగరాజు గౌడ్ బత్తుల మల్లేష్ గౌడ్ చెరకు రాము గౌడ్ మారగొని గణేష్ గౌడ్ పాశం భరత్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ మలిగె రవి పోల్దదాస్ రాజు ఉప్కగుల శ్రీశైలం గౌడ్ మేకల అనిల్‌లి సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్ మార్గం శేఖర్ మోహన్ కృష్ణ మాదగోని స్వామి కట్టా యాదగిరి అప్పిడి శేఖర్ రెడ్డి ఆందోజు సన్నిద్ చారి బాలగొని శ్రీకాంత్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.




- ప్రమాదకరంగా మూలమలుపులు
- భద్రతా చర్యలు పట్టించుకోని నాయకులు
- ఐదు మంది ప్రాణాలు బలిగొన్న స్పందించిన నాయకులు అధికారులు



# ఆ మూలమలుపు యమ డేంజర్

భూదాన్ పోచంపల్లి డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య): భూధాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామం శివారులోని మూలమలుపు ప్రమాదకరంగా మారింది. మూలమలుపు రోడ్డులో ఎదురుగా వచ్చే వాహనాలు కని పించక పోవడం, ప్రమాద సూచిక బోర్డు లేకపోవడం దగ్గరికి వచ్చేదాకా చెరువు కనిపించకపోవడంతో అతివేగంగా వాహనాలు ప్రయాణిస్తుండ టంతో వరుస ప్రమాదాలు జరుగుతు ప్రాణాలు కోల్పోతున్నారు




. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రజా ప్రతినిధులు అధికారులు రక్షణ చర్యలు చేపట్టడం లేదు. డిసెంబర్ 7న జలాల్పూర్ చెరువులోకి కారు దూసుకెళ్లి ఐదు మంది యువకులు దుర్మరణం చెందారు. ఆ ఘటన మరువకముందే శనివారం




కారులో ప్రయాణిస్తు చెరువుకట్ట మూలమలుపు వద్ద బారికేడును ఢీ కొట్టి అదే ప్రదేశంలో కారు చెరువులకు దూసుకెళ్లింది . ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వాహనదారులు గమనించి కారులో నుంచి ఇద్దరినీ బయటికి తీశారు . కారు ముందు భాగం ధ్వంసం కాగా డ్రైవింగ్ చేస్తున్న చంద్రా రెడ్డికి స్వల్ప గాయాలు అయ్యాయి. వరుస ప్రమాదాలు జరుగుతున్న చెరువు వద్ద అధికారులు భద్రతా చర్యలు చేపట్టడం లేదు . రోడ్డు ప్రమాదాల నివారణకి మూల మలుపులు సవరించాలని , రక్షణ గోడ స్పీడ్ బ్రేకర్లు , సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు . ఐదు మంది యువకులు జల సమాది అయినా స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు కనీసం పరామర్శించిన పాపాన పోలేదని , చెరువు వద్ద భద్రత చర్యలు చేపట్టడం లేదని, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు . ఇకనైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వరుసగా జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.






## హైయెస్ట్ మెజారిటీ ఇచ్చిన సీతారాంపురం హామీలు

# 10 రోజుల్లో నెరవేర్చి తీరుతా : ఎంఎల్ఏ బీర్ల

యాదగిరిగుట్ట వార్త వేదిక సూర్య 22

ఆలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ బీర్ల ఐలయ్యనీ సీతారాంపురం గ్రామప్రజలు గెలిచి సమత్సరం దాటినా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని నిలదీయగా, హైయెస్ట్ మెజారిటీ ఇచ్చిన సీతారాంపురానికి గెలిచే ముందు వెంటనే చేస్తాను అని ఇచ్చిన హామీలు 10రోజుల్లో నెరవేర్చి తీరుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఉరి జనం సమస్యలు ఈ విధంగా ఏకరువు పెట్టారు

**రోడ్డు సమస్య:**

1. జీడికల్ వయా వెల్మజాల నుండి సీతారాంపురం వరకు రోడ్డు పరిస్థితి చాలా అధ్వానంగా తయారైంది, గత పది సంవత్సరాలుగా ఈ రోడ్ ను ఎవరు పట్టించుకోలేదు... ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

ఈ విషయం గురించి చాలా సార్లు మీ దృష్టికి తీసుకురావడం జరిగింది, కావున దయచేసి యుద్ధ ప్రాతిపదికన ఈ రోడ్డు ను నిర్మించాలాని విజ్ఞప్తి .

2. మరిపడగ నుండి వయా సీతారాంపురం మీదుగా బ్రాహ్మణపల్లి వరకు రోడ్డు విస్తరణ.

**బస్సు సౌకర్యం:** సూర్యాపేట హైవే నుండి వయా మరిపడిగా, సీతారాంపురం,వెల్మాజాల,జీడికల్, ఆలేరు బస్సు సౌకర్యం శాంక్షన్ చేయగలరు.

**ఊరిలోని ఇతర సమస్యలు**

1. వాటర్ ప్లాంట్, హాస్పిటల్, అంగన్ వాడి భవన్, సబ్ స్టేషన్, బస్సు షెల్టర్, స్కూల్ ప్రహారిగోడ, 33kv, 11 kv సబ్ స్టేషన్ నిర్మాణం.

**2. చెరువులు, కుంటల మరమ్మతు**

వెంకయ్య కుంట నుండి చెరువునకు సరఫరా కాలువ మరమ్మత్తు పనులు చేపట్టగలరు.

ఈ కార్ర్యమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మజ్జిగ కృష్ణగారు,ఊరి పెద్దలు షెగూరి పెద్దపురం,రిపోర్టర్ విక్రమ్ రెడ్డి, ఏనుగ శ్రీశైలం,మలిపెద్ది మల్లారెడ్డి, బొడిగ యాదగిరి,పాలడుగు కృష్ణ,బోరెం వెంకన్న, రిపోర్టర్ వేణు, దాయ సురేష్,ఇంకా పలువురు ఊరిజనం పాల్గొన్నారు.

## కిసాన్ సేవా రత్న అవార్డ్ అందుకున్న వలిగొండ మాజీ జడ్పీటిసి వాకిటి పద్మ అనంత రెడ్డి

రామన్నపేట, డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని ఆదివారం రోజు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ విజ్ఞాన ప్రతిష్ఠన్ జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నరసింహులు, రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు కోదండరాం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాజేందర్ రెడ్డి, పనుమట్టి పావని జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్ల వెంకటేశం, వాకిటి రాంరెడ్డి, ఈ అవార్డు కార్యక్రమంలో వలిగొండ మండలం మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంత్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డికి కిసాన్ సేవ రత్న అవార్డు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అందజేసారు. ఈ గ్లోబల్ సదస్సులో వేణు రెడ్డి, భవాని




రెడ్డి,మరియు జిల్లా అధికారులు కలెక్టర్ హనుమంతరావు, జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు జిల్లాల నుండి మరియు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో రైతులు రైతు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ వేషధారణీలో చిన్నారులు పాల్గొన్నారు. సేంద్రియ స్టాల్స్ ఏర్పాటు చేసారు. అనంతరం ఈ కార్యక్రమా నికి విచ్చేసిన రైతులకు ఘనంగా సన్మానం చేసారు.

## శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

**భగవంతుడికి భక్తితో పూజలు చేస్తే భగవంతుని అనుగ్రహం మనపై ఎల్లప్పుడూ ఉంటుంది**

చౌటుప్పల్, డిసెంబర్ 22 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో ఆదివారం అన్న ప్రసాద వితరణనను డాక్టర్ మువ్వా సుమన్ కళ్యాణ్ - దివ్య దంపతులు మరియు గుత్తికొండ సుధీర్ గురుస్వామి శబరి యాత్ర బృందం మరియు గోశిక వినయ్ (ఉప్పు ఆంజనేయులు తిరందాస్ జగన్నాథం) వారు అన్న ప్రసాద వితరణ నిర్వహించినారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదం తీసుకుంటు న్నాను అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతు భగవంతునికి భక్తి భావంతో మనస్ఫూర్తిగా పూజలు చేస్తే భగవంతుడు ఎల్లప్పుడు మన వెంటే ఉంటాడని అన్నారు హరిహర పుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి మాలవేసి దీక్షలు చేస్తున్న స్వాములకు అన్న ప్రసాద వితరణ చేస్తే ఈ కలియుగంలో మానవునికి అంతకంటే పుణ్యఫలం ఏదీ లేదు ప్రతి ఒక్కరు అయ్యప్ప స్వామికి అన్న ప్రసాద వితరణ చేయాలని అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ఉపాధ్యక్షులు తుర్పటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు ఉప్పు ఆంజనేయులు దాచేపల్లి ప్రకాష్ గుప్తా ఉప్పు భద్రయ్య డాక్టర్ సుమన్ కళ్యాణ్ మల్లేపల్లి శ్రీనివాసరెడ్డి చిలువేరు





మంగయ్య సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ బోరెం రాజశేఖర్ రెడ్డి కుంటల శశికాంత్ బోరెం దయాకర్ రెడ్డి కొలను స్వామిదాస్ పాల్సం రాజేష్ గౌడ్ చోల్లేటి పాండురంగచారి గంట నాగరాజు దాడి అశోక్ రెడ్డి మిర్యాల విజయ్ కుమార్ సంపత్ రమణారావు తూర్పాటి వెంకటేష్ చెరుకుపల్లి వేణుమాధవ్ రెడ్డి కౌశిక్ రెడ్డి సుక్క రాంచరణ్ తేజేశ్వర్ తూర్పాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలి

**దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది**

**-ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి**

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ డిసెంబర్ 22న (వార్త వేదిక సూర్య): ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణములో అయ్యప్ప దేవాలయంలో పడి పూజ సందర్భంగా మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నీల రవికుమార్,చంద్రమౌళి గురుస్వామి, రమావత్ మోహన్ కృష్ణ, రమావత్ తులిసిరం, వడ్త్యా బలు, పగిడిమర్రి సతీష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్

దేవరకొండ డిసెంబర్ 22 న్యూస్ (వార్తా వేదిక సూర్య):
దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు వెళ్ళంకి రాధాకిషన్ యాదమ్మ గారి మనవడు మరియు వర్కల గ్రామానికి చెందిన కుర్మేటీ కృష్ణయ్య మనవరాలు జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై,చిన్నారులను ఆశీర్వదించి,





శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మండల నాయకులు కొండల్ యాదవ్, PACs చైర్మన్ వెంకటయ్య,మాజి సర్పంచ్ గడ్డం పురుషోత్తం రెడ్డి,మాజి ఎంపీటీసి సదనంద్, కాసారపు శ్రీను, ఎలిమినేటి నర్సింహా,సిద్ధిక్,మాజీ కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, రియాజ్ పాషా,గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందు రవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహాలక్ష్మమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ డిసెంబర్ 22 న్యూస్ (వార్తా వేదిక సూర్య):
దేవరకొండ నియోజకవర్గం లోని చందంపేట మండలం తెల్దేపల్లి గ్రామంలో మహాలక్ష్మమ్మ అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం చందంపేట మండలం తెల్దెవరపల్లి గ్రామంలో మహాలక్ష్మమ్మ జాతర సందర్భంగా మాజీ శాసన సభ్యులు రమావత్



రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యసాని రాజవర్ధన్ రెడ్డి, జర్పుల లోక్యా నాయక్, రమావత్ మోహన్ కృష్ణ,గణేష్,తరి గోవర్ధన్, రమావత్ తులిసిరామ్, వాడిత్య బాలు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మనువాదం మానవాలి మనుగడకు తీవ్రమైన ముప్పు

**- మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

నల్లగొండ టౌన్, డిసెంబర్ 22(వార్తా వేదిక సూర్య):
మనువాదం మానవాలి మనుగడకు తీవ్రమైనా ముప్పు అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. ఈరోజు నల్గొండ మహిళా సంఘం ఆధ్వర్యంలో పికనిక్ వర్క్‌షాప్ జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యకక్షతన paపల్లి మండలం పుట్టంగండి వద్ద జరిగింది. ముఖ్య అతిధిగా మల్లు లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోందని,75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే- ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు.. "అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది. అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్చరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకు పడుతూ, తన మనువాద ధోరణిని బయటపెట్టుకున్నారాణి అన్నారు. అంబేద్కర్ పేరు ఉచ్చరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి, బిజెపి అసలు బుద్ధిని చూపించుకున్నారు. ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పాకైనా ఆయన చేసిన తప్పుకు లెంపలేసుకొని సభను క్షమాపణ కోరాల్సింది. ఆ పని చేయకపోగా అన్ని సందర్భాల్లాగానే ఈసారి కూడా విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హోంమంత్రి, ఆయన పరివార గణమూ వ్యవహరించటం సిగ్గుచేటన్నారు. తగుదునమ్మా అని ప్రధాని మోదీ తన అనుంగు అనుచరుడిని వెనకేసుకురావటం, ఎప్పటిలాగానే నెహ్రూని, కాంగ్రెస్‌ని రంగంలోకి లాక్కొచ్చి పాత పాటలే వల్లెవేయడం దబాయింపు ధోరణికి పరాకాష్ట.
అమిత్ షా అక్కసు వాక్కులు అప్పటికప్పుడు అనుకోకుండా, ఆవేశపరంగా వచ్చినవి కావు. సంఘ పరివారం అణువణువునా అంబేద్కర్ పట్ల జీర్ణించుకొని ఉన్న అసహనపు భావజాలానికి బహిర్గత వ్యక్తీకరణే అది. దేశానికి దశాదిశా నిర్ణయించుకొని,



అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రూపొందించుకొన్న తరుణంలో నేటి బిజెపి మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. తాము అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతి కి స్థానం లేకుండా పోయిందే అని స్వయంగా గోల్వాల్కర్ తమ ఆర్గనైజర్ పత్రికలో వ్యాసాలు రాసుకున్నారు. దేశానికి ఈ రాజ్యాంగం పనికి రాదని, మూడు రంగుల జెండా అరిష్టమని పేర్కొనటమే కాదుబీ కొంతమంది రాష్ట్ర ప్రేమి యువదళ్ కార్యకర్తలు 2021లో నాగ్‌పూర్ ఆర్ఆర్ఎస్ కార్యాలయం మీద బలవంతంగా మువ్వన్నెల జెండా ఎగురవేసేదాకా వాళ్లు జాతీయజెండాను గుర్తించలేదని అన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ అవకాశం వచ్చిన ప్రతిసారి రాజ్యాంగంపై విరుచుకుపడడం చాలామంది కాషాయదళ నాయకులకు అలవాటే. గత లోక్‌సభ ఎన్నికల తరుణంలో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగం మార్చి తీరుతామంటూ కొంతమంది బిజెపి నాయకులు బాహాటంగా ప్రకటించిన సంగతి విదితమే! నోటితో నవ్వి నొసటతో వెక్కిరించిన తీరుగానే బిజెపి అంబేద్కర్ పట్ల వ్యవహరిస్తూ ఉంటుంది. ఆయన విగ్రహానికి భారీగా పూలదండలు వేసి, ఘనంగా కబుర్లు చెప్పటంబీ రాజ్యాంగం నిర్దేశించిన విలువలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ఆ పార్టీ కపట నీతి నిదర్శణమని అన్నారు. మనుస్మృతి అత్యంత దుర్మార్గమైనదని, ఈ దేశానికి ఏమాత్రం పనికిరాదని అంబేద్కరే స్వయంగా దానిని దగ్ధం చేశారు. అలాంటి కాలం చెల్లిన క్రూరమైన మనువాదాన్ని నెత్తిన పెట్టుకొని, సనాతనమే తమ అభిమతంగా ఊరేగే బిజెపి గణం ఇక అంబేద్కర్ మహాశయుడి మార్గాన్ని ఎక్కడ గౌరవిస్తుంది? లోన ఒకటి బోధిస్తూ, అభిమానిస్తూ, బయట రకరకాల రంగుల మార్చే నటనా విన్యాసాలు చేయడంబీ అధికార అవసరాలకు తగ్గట్టుగా అబద్ధాలకు తెగించటం సావార్కర్ కాలం నుంచీ సంఘ్ పరివారానికి అలవాటని అన్నారు.
ఈ నేపథ్యంలోనే అమిత్ షా అసహనంలోంచి అహంకారపు వ్యాఖ్యలు బయటకొచ్చాయి. ఈ తరహా పెత్తందారీ పోకడలు భారత రాజ్యాంగపు స్ఫూర్తికి ప్రమాదకరం. కాబట్టి హోంమంత్రి అమిత్ షా బుకాయింపు పర్వాన్ని కట్టిపెట్టి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాజ్యాంగబద్ధంగా ప్రాప్తించిన పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా అనురాధ జిట్టా సరోజ జిల్లా ఆఫీస్ బేరర్స్ పద్మ భూతం అరుణ,నాగమణి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమ్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా మ్యాథమెటిక్స్ డే

**విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము**

**మారుమూల ప్రాంత విద్యార్థుల ఉన్నతికి కృషి...**

**ప్రైమ్ అకాడమీ నిర్వాహకులు శ్రీనివాస్**

దేవరకొండ డిసెంబర్ 22 న్యూస్ (వార్త వేదిక సూర్య):
దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి పట్టణంలో దేవరకొండ రోడ్డులో గల మటీల్డా ఇంగ్లీష్ మాధ్యమ పాఠశాలలో ప్రైమ్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీనివాస అమానుజన్ జయంతి మ్యాథ్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొండమల్లేపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఏరుకొండ రాము మాట్లాడుతూ విద్యార్థులు మ్యాథ్స్ లో పట్టును సాధించి శ్రీనివాస రామానుజన్‌ని ఆదర్శంగా తీసుకొని ముందు కెళ్లాలన్నారు. శ్రీనివాస రామానుజన్ తమిళనాడులోని ఈరోడు గ్రామంలో 1887 డిసెంబర్ 22న జన్మించాడని అన్నారు. సంఖ్యల విశ్లేషణాత్మక సిద్ధాంతానికి గణనీయమైన కృషి చేశాడని అన్నారు. ఇక పరిష్కారం కావన్న గణితాంలోని కొన్ని అంశా లను కూడా పరిష్కారం చూపిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు.












ప్రపంచవ్యాప్తంగా ఉన్న గణిత మేధావులలో శ్రీనివాస రామానుజన్ ఒకరిగా గుర్తింపు పొందారు అని అన్నారు . 1918 ఫిబ్రవరి 18న శ్రీనివాస రామానుజన్ లండన్ రాయల్ సొసైటీ ఫెలో గా ఎన్నికయ్యారని అన్నారు. విద్యార్థులు అబ్దుల్ కలాం, అంబేద్కర్ వంటి ఆదర్శప్రాయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. మ్యాథ్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. తల్లిదండ్రులను గురువులను గౌరవించి సన్మార్గంలో నడిచి ఉన్నతంగా ఎదగాలని సూచించారు .విద్యార్థి దశలో సాత్విక ,పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు.
మారుమూల ప్రాంతమైన కొండమల్లేపల్లి పట్టణంలో విద్యార్థులకు ఐఐటి, నవోదయ, సైనిక్ స్కూల్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు .గతంలో పోటీ పరీక్షలకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు హైదరాబాదు వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు అని, ప్రస్తుతం ఇక్కడే కోచింగ్ ఇస్తుండడంతో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్‌తో పాటు పలు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ విద్యార్థులకు పోటీ పరీక్షలలో శిక్షణ ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమ్ అకాడమీ నిర్వాహకులు కల్మూరి శ్రీనివాస్, సత్యనారాయణ, అనంతలక్ష్మి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల్ గ్రామంలో రైతుల ఉత్పత్తిదారుల సమాఖ్య గోడౌన్‌ను ప్రారంభించిన సమాఖ్య అధ్యక్షులు పల్లె పుష్ప రెడ్డి

నారాయణపురం మండలం: డిసెంబర్ 22, (వార్త వేదిక సూర్య):
నారాయణపురం మండలం సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య గోడౌన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల రైతు సంఘాల నాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొని ప్రారంభోత్సవం చేయడం జరిగింది.
2019 సంవత్సరంలో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సహకారంతో నారాయణపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ను ధన్ ఫౌండేషన్ ప్రోత్సహించింది.
రిజిస్ట్రేషన్ జరిగిన నాటి నుంచి ఈ ఫెడరేషన్ రైతాంగం ఎదుగుదలకు కృషి చేస్తోంది అని అన్నారు.
ఈ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా రైతులకు నాణ్యమైన పంట ఇన్ పుట్స్, క్రాప్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, వాల్యూ అడిక్షన్ అండ్ మార్కెటింగ్, ఆగ్రో అడ్వైజరీ సేవలు అందుతాయి అని చెప్పారు.



ఇప్పుడు ఫార్మర్స్ ఫెడరేషన్ సుస్థిరతను పెంపొందించడానికి మదర్ థెరిస్సా రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ద్వారా ఈ సంస్థకు మద్దతు లభించింది.
సుమారు రూ.26,00000 వ్యయంతో ఫెడరేషన్ భవనాన్ని ప్రారంభోత్సవం చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ చైర్మన్ పల్లె పుష్ప రెడ్డి, సెక్రెటరీ జక్కిడి మెగా రెడ్డి, బోర్డు సభ్యులు, సీఈవో దేవరకొండ బాబు, ధన్ ఫౌండేషన్ రీజినల్ కోఆర్డినేటర్ మల్లికార్జున్, సర్వేల్ శ్రీ రామలింగేశ్వర దేవస్థానం చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ వెల్లంకి చంద్రయ్య గౌడ్, మాజీ తాజా సర్పంచ్ కట్టెల బిక్షపతి, మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నలపరాజు స్వామి, వెనుముల జగన్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, బాజా అంజయ్య, గాదరి శంకరయ్య, బొల్లమల్ల సత్యనారాయణ, చిలకరాజు రాజు, సుక్క స్వామి, చెరుకు నరేష్, కట్టెల బాలకృష్ణ, వెల్లంకి నరేష్, గ్రామ రైతు నాయకులు, అధ్యక్షులు, ధన్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కుల పరిరక్షకుడు పి.వి.రావు

**శ్రామిక వర్గ అభ్యున్నతికి కృషిచేసిన కాకా వెంకటస్వామి**

**ఘనంగా నివాళులు అర్పించిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ కుశంగల రాజు**

భువనగిరి డిసెంబర్ 22, (వార్తా వేదిక సూర్య):
రాజ్యాంగ హక్కుల పరిరక్షకుడు పివి రావు, శ్రామిక వర్గం కోసం నిరంతరం పోరాడిన కాకా వెంకటస్వామిలు అంటూ, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ కుశంగల రాజు కొనియాడారు. పివిరావు 19వ వర్ధంతి, కేంద్ర మాజీ మంత్రి సిడబ్ల్యుసి మెంబర్ గడ్డం వెంకటస్వామి( కాక) 10వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం ఆరాటంతో పోరాటాలు చేసిన మహనీయులు అని కీర్తించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమించి తప్పించారని ఆ క్రమంలో అందరం భాగస్వాములై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మాల జర్నలిస్టు అసోసియేషన్ కో కన్వీనర్ దొంత సత్యం మాట్లాడుతూ, ఐక్యతతో నే హక్కుల సాధన జరుగుతుందని, మహనీయుల ఆదర్శంగా పోరాటానికి ముందుకు సాగాలని కోరారు.కార్యక్రమంలో రావుల సుధాకర్ రాజు, బొంతల




నర్సింగ రావు, దొనకొండ నర్సింగరావు, నిలుగొండ శివ, సంగిశెట్టి స్వామి దాస్, మాదాసు వినోద్, పడిగం కిషన్, భాజా స్వామి, ఉద్యోగ సంఘ నాయకుడు ఉప్పల నరసయ్య, జిల్లా నాయకులు రాసవల్ల సుదర్శన్, సత్యనారాయణ, తుక్కపురం సుమన్, నిలుగొండ కృష్ణ, బెర గణేష్ మాల మహానాడు నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ డిసెంబర్ 22 న్యూస్ (వార్తా వేదిక సూర్య):
దేవరకొండ మండల పరిధిలోని ఇద్దంపల్లి గ్రామానికి చెందిన కాగుల కృష్ణయ్యకుమారుడు కాగుల శివగారి వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని,నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్ర మంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మాజీ ఎంపీపీ గోవింద్,మాల్ రెడ్డి రంగా రెడ్డి,పందుల వెంకటయ్య,రవీందర్ రెడ్డి,పిల్లి పర్వతాలు, కొల్కులపల్లి నారయ్య,రామకృష్ణ, నాగరాజు, పిల్లి జంగయ్య, నిరీకంటి ముత్తయ్య,కిన్నెర వెంకటయ్య, ఐతా రాజు రాములు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## యోగ గురువు పాండుకు షీల్డ్ అందజేస్తున్న చేస్తున్న చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వేణు రెడ్డి రాజు

**చౌటుప్పల్ డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):**
గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ– జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు 2024 యాదగిరిగుట్ట లో గాంధీ గ్లోబల్ జాతీయ సదస్సు గాంధీ గ్లోబల్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో రెడ్డి సంక్షేమ సంఘం లో ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సులో సుఖినోభవంతు ఫౌండేషన్ స్వాములవారి లింగోటం వారి ఆధ్వర్యంలో యోగ గురువు పాలకూర పాండు గురూజీ బృందంతో ఆదివారం యోగాసనాలు ప్రదర్శించారు అనంతరం యోగా గురువు పాండుకు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్




వేణు రెడ్డి రాజు గాంధీ గ్లోబల్ ఆధ్వర్యంలో షీల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకూర పాండు, పల్చం పాపయ్య గౌడ్ హరీష్ సాత్విక్ రుక్మిణి మాతాజీ మమత జ్ఞానేశ్వర్ రక్షిత మోక్షిత నందిని ధరణి పాల్గొన్నారు.










### లైన్స్ క్లబ్ చైర్మన్ నాంపల్లి రమేష్ సంగీత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

**చౌటుప్పల్ డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):**
లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ నాంపల్లి రమేష్ సంగీత దంపతుల పెళ్లిరోజు




సందర్భంగా ఆదివారం చౌటుప్పల ప్రభుత్వ వైద్యశాల నందు అల్ప ఆహార పంపిణీ చేశారు .అనంతరం కస్తూర్బా స్కూల్ మైనార్టీ స్కూల్ పిల్ల లకు దుప్పట్ల పంపిణీ చేశారు.

అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లయన్స్ భవన్ నందు ప్రతి ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తుండడం జరిగింది ఈ కార్యక్రమం 100 ఆదివారాలు ఉచిత కంటి పరీక్షలు నిర్వాహ ఇచ్చినటు వంటి డాక్టర్ సంధ్యారాణి శ్రీనివాసా చారి గార్లకు ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా కార్యదర్శి మోగుదాల రమేష్ గౌడ్ కోశాధికారి గోశిక కరుణాకర్ చేతుల మీదుగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు కొసనం రాంరెడ్డి తిరందాసు జగన్నాథ్ ఎండి అత్తర్ పాషా కాసుల వెంకటేశం కటకం ప్రశాంత్ వేముల నరసింహ సిలివేరు మంగయ్య అయ్యాడపు ప్రతాపరెడ్డి దాచేపల్లి శ్రీనివాస్ సురోజు సత్యనారాయణ చారి నరసింహ జానీ తదితరులు పాల్గొనడం జరిగింది





## అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
### క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడుతున్న డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):**
అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు ఆదివారం జగిత్యాల



పట్టణంలోని 16వ వార్డు సి ఎస్ ఐ చర్చ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనీ ఆయన కేక్ కట్ చేశారు. ,క్రైస్తవ సోదర సోదరిమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డ ఒక్క ఏడాదిలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందరితో కలిసి




క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యేసు ప్రభువు ఆలోచనలు బోధనలు వారి జీవితం సేవా ప్రేమ దయ త్యాగం అనేది నేటి ప్రపంచం ఆచరించాల్సిన అవసరం ఉందనీ అన్నారు. ప్రతి ఒక్కరూ వారి మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలన్నారు. సి ఎస్ ఐ చర్చ అభివృద్ధి కి తన వంతుగా కృషి చేశామని గుర్తు చేశారు. సి ఎస్ ఐ చర్చ్ తో నాకు 50 ఏండ్ల అనుబంధం ఉందని గుర్తు చేశారు. రాజకీయాలు ఎన్నికల వరకు పరిమితం అభివృద్ధి నిరంతరం ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని అన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, స్థానిక కౌన్సిలర్ కూతురు రాజేష్,, డి ఎం డబ్ల్యు ఓ చత్రు, ఎమ్మార్వోరామ్మోహన్ ,సీనియర్ నాయకులు బాలే శంకర్,డిష్ జగన్, కౌన్సిలర్ పంబాల రాం కుమార్,నాయకులు పోతునూక మహేష్,సుమన్ రావు,గంగారాం,రంగు రమేష్,విగ్నేశ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయి కుమార్,పాస్టర్ అనోసి యేషన్ సెల్విన్, జీవరత్నం, క్రైస్తవ సోదర సోదరిమణులు, నాయ కులు తదితరులు పాల్గొన్నారు.







## క్యారమ్ బాల్‌తో బౌల్డ్ చేశావు

### అశ్విన్‌కు మోదీ ఉద్వేగభరిత లేఖ

న్యూఢిల్లీ: అంతర్జాతీయ క్రికెట్‌కు ఇటీవల వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ ఉద్వేగభరిత లేఖ రాశారు. భారత క్రికెట్‌కు అతడు అందించిన సేవలను కొనియాడారు. అశ్విన్ రిటైర్మెంట్‌ను అతడికే ప్రత్యేకమైన క్యారమ్ బాల్‌తో మోదీ పోల్చారు. 'అంతర్జాతీయ క్రికెట్‌కు నీవు వీడ్కోలు పలకడం భారత్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను ఆశ్చర్యానికి లోనుచేసింది. వారంతా నీనుంచి దూసుకొచ్చే ఆఫ్‌బ్రేక్ బంతుల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో ఓ క్యారమ్ బాల్ విసిరి అందరినీ బౌల్డ్ చేశావు' అని పేర్కొన్నారు. 'క్రికెట్‌పట్ల నీ నిబద్ధత ప్రశ్నించలేనిది.. ఆసుపత్రిలో ఉన్న తల్లిని పరామర్శించి వెళ్లి మళ్లీ జట్టుకు సేవలందించడం ఆటపట్ల నీ చిత్తశుద్ధికి నిదర్శనం. వరదతో చెన్నై అతలాకుతలం అయినా కుటుంబం గురించి ఆందోళన చెందకుండా దక్షిణాఫ్రికాతో



ఆడిన సందర్భం ఇంకా గుర్తుంది' అని మోదీ ప్రశంసించారు.




## టీమిండియాకు బ్యాటింగే భారం

**టీమిండియాను కొంత కాలంగా బ్యాటింగ్ సమస్య వెంటాడుతున్న సంగతి తెలిసిందే. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌తో పాటు తాజాగా ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలను భారత్‌ను ఈ సమస్య వేధిస్తోంది. ఆసీస్‌తో జరిగిన మూడు టెస్టులోనూ భారత బ్యాటర్లు పూర్తిగా విఫలమయ్యారు.**

యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌తో పాటు సీనియర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు పేలవమైన బ్యాటింగ్‌తో నిరాశ పరుస్తున్నారు. భారీ ఆశలు పెట్టుకున్న యశస్వి, గిల్‌లు తమ స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచడంలో విఫలమవుతున్నారు. కొంతకాలంగా టెస్టుల్లో అదరగొట్టిన వీరిద్దరూ ఆసీస్ గడ్డపై మాత్రం పూర్తిగా నిరాశ పరుస్తున్నారు. ఇద్దరు తమ సహజ శైలిలో బ్యాటింగ్ చేయలేక పోతున్నారు. వీరి వైఫల్యం జట్టుకు ప్రతికూలంగా మారింది. మిగిలిన రెండు మ్యాచుల్లోనైనా వీరు తమ స్థాయికి తగ్గ బ్యాటింగ్‌ను కనబరచాల్సిన అవసరం ఉంది. లేకుంటే టీమిండియాకు మిగిలిన మ్యాచుల్లోనూ ఇబ్బందులు తప్పక పోవచ్చు.



### తీరు మారాల్సిందే..

వరుస వైఫల్యాలు చవిచూస్తున్న టీమిండియా బ్యాటర్లు తమ బ్యాటింగ్‌ను మెరుగు పరుచుకోవడంపై దృష్టి పెట్టడం లేదు. సీనియన్, జూనియర్ అనే తేడా లేకుండా ప్రతి బ్యాటర్ చెత్త బ్యాటింగ్‌తో నిరాశకు గురి చేస్తున్నాడు. పరుగుల యంత్రంగా పేరు తెచ్చుకున్న విరాట్ కోహ్లి పూర్తిగా తేలిపోతున్నాడు. ఇప్పటి వరకు ఆడిన మూడు టెస్టుల్లోనూ విఫలమయ్యాడు. ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా మెరుగైన బ్యాటింగ్‌ను కనబరచలేక పోయాడు. ఈ సిరీస్‌లో జట్టుకు అండగా నిలుస్తాడని ఆశిస్తే పేలవమైన బ్యాటింగ్‌తో టీమ్‌కు భారంగా మారాడు.

ఒకప్పుడూ ప్రత్యర్థి జట్ల బౌలర్లకు సింహస్వప్నంగా ఉన్న కోహ్లి ఇటీవల కాలంలో ఫామ్ లేమీతో బాధపడుతున్నాడు. న్యూజిలాండ్ సిరీస్‌లో కూడా పూర్తిగా నిరాశ పరిచాడు. బోర్డర్‌గవాస్కర్ సిరీస్‌లోనూ అదే



సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాడు. ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా 15 పరుగులకు మంచి స్కోరును సాధించలేక పోయాడు. దీన్ని బట్టి అతని బ్యాటింగ్ ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మది కూడా ఇలాంటి పరిస్థితే. ఇప్పటి వరకు ఆడిన రెండు టెస్టుల్లోనూ విఫలమయ్యాడు. అడిలైడ్ టెస్టులో అయితే రెండు ఇన్నింగ్స్‌లలోనూ సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరాడు. మూడో టెస్టులో కూడా తేలిపోయాడు.

వికెట్ కీపర్ రిషబ్ పంత్‌ది కూడా ఇలాంటి పరిస్థితే. అతను కూడా వరుస వైఫల్యాలు చవిచూస్తున్నాడు. రానున్న మ్యాచుల్లోనైనా రోహిత్, కోహ్లి, పంత్‌లు మెరుగైన బ్యాటింగ్‌ను కనబరచాల్సి ఉంటోంది. ఈ సిరీస్‌లో కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా తప్ప మిగతా బ్యాటర్లు పూర్తిగా విఫలమవుతూ వస్తున్నారు. దీంతో ప్రతి మ్యాచ్‌లోనూ టీమిండియాకు బ్యాటింగ్ కష్టాలు ఎదురవుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా బ్యాటర్లు తమ తీరును మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే జట్టుకు ప్రయోజనంగా ఉంటుందిఉంటుంది.

## ఆసియా క్వీన్ భారత్

### అండర్-19 టీ20 చాంపియన్‌షిప్ - హాఫ్ సెంచరీతో మెరిసిన త్రిష
### ఫైనల్లో బంగ్లాదేశ్ చిత్తు

**కౌలాలంపూర్:** భారత జట్టు అండర్–19 ఆసియా కప్‌ను కైవసం చేసుకుంది. టోర్నమెంట్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న తెలుగు బ్యాటర్ గొంగడి త్రిష ఫైనల్లోనూ అదరగొట్టింది. క్లిష్టమైన పిచ్‌పై ఓపెనర్‌గా దిగిన త్రిష (47 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 52) మెరుపు హాఫ్ సెంచరీతో భళా అనిపించింది. దాంతో బంగ్లాదేశ్‌తో ఆదివారం జరిగిన మహిళల అండర్–19 ఆసియా కప్ టీ20 టోర్నమెంట్ ఫైనల్లో యువ భారత్ 41 పరుగులతో ఘన విజయం సాధించింది. తద్వారా తొలిసారి నిర్వహించిన టోర్నీ టైటిల్ అందుకుంది. టాస్ కోల్పోయి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 117 పరుగులు సాధించింది. మిథిలా వినోద్ (17), కెప్టెన్ నికీ ప్రసాద్ (12) పర్లేదనిపించారు. ఫర్జానా నాలుగు వికెట్లు పడగొట్టింది. స్వల్ప ఛేదనలో భారత స్పిన్నర్లు ఆయుషి (3/17), పరునిక (2/12), సోనమ్ (2/13) ధాటికి బంగ్లాదేశ్ 18.3 ఓవర్లలో 76 పరుగులకే కుప్పకూలింది. ఫిర్దౌస్ (22), ఫహోమిద (18) మాత్రమే రాణించారు. త్రిష 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస'గా నిలవడం విశేషం.





# అలాంటి అబ్బాయి కావాలి : రష్మిక

అగ్ర కథానాయిక రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉంది. 'పుష్ప-2' విజయోత్సాహంలో ఉన్న ఈ భామ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. తన లైఫ్‌లోకి రాబోయే భాగస్వామి ఎలా ఉండాలో వివరించింది. జీవితంలోని ప్రతీ మలుపులో అతను తోడుండాలని, కష్టసమయంలో అండగా నిలబడాలని, అన్నివేళల్లో భద్రతనివ్వాలని చెప్పింది.

రష్మిక మందన్న మాట్లాడుతూ 'స్త్రీ పురుష సంబంధాల్లో పరస్పర గౌరవం, నమ్మకం చాలా ముఖ్యమైన అంశాలు. ఒకరిపట్ల ఒకరికి గౌరవం ఉంటే జీవితాంతం కలిసి ఉండొచ్చు. కోపతాపాలకు దూరంగా అర్థం చేసుకునే సహృదయత కలిగి ఉండాలి.

అలాంటి అబ్బాయే కావాలనుకుంటున్నా' అని చెప్పింది. జీవితానికి తప్పకుండా ఓ తోడు అవసరమని, మన కష్టాలను పంచుకునే వారు లేని జీవితాన్ని ఊహించలేమని రష్మిక మందన్న అభిప్రాయపడింది. ప్రస్తుతం ఆమె 'ది గర్ల్‌ఫ్రెండ్' 'రెయిన్‌బో' 'సికందర్' 'ఛావా' 'కుబేర' చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# 'గేమ్ చేంజర్'తో రామ్ చరణ్‌కు జాతీయ అవార్డు : సుకుమార్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఎస్.శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గేమ్ చేంజర్' జనవరి 10న విడుదల కాబోతోంది. సంక్రాంతికి రాబోతోన్న ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. ఈ మూవీలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఛరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి ఆధ్వర్యంలో డల్లాస్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ.. 'శంకర్ చేసిన స్నేహితుడు సినిమాకు గెస్టుగా వెళ్లాను.

ఆ టైంలో ఆయనతో మాట్లాడేందుకు కూడా చాలా టెన్షన్ పడ్డాను. నాతో కాకపోయినా ఎవరితో అయినా సరే ఓ తెలుగు సినిమా చేయండని అడుగుదామని కూడా అడగలేకపోయాను. కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా.. క్రికెట్‌కు సచిన్ ఎలాగో.. ఇండియన్ సినిమాకు శంకర్ అలా.. డైరెక్టర్లకే డైరెక్టర్ ఆయన. అలాంటి శంకర్ తో పని చేయడం నా అదృష్టం. నా నుంచి సోలో ఫిల్మ్ వచ్చి ఐదేళ్లు అవుతోంది. ఇది నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశపర్చదు. ఏం సాధించాలన్నా సహనం ఉండాలి. పుష్ప 2తో సుకుమార్ అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. అలాంటి సుకుమార్ మా ఈవెంట్‌కు వచ్చి మాట్లాడటం ఆనందంగా ఉంది. దిల్ రాజుతో పని చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

# ఆకట్టుకుంటున్న వెంకీ సాంగ్

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ కాంపౌండ్ నుంచి రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి వస్తున్నాం. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ



మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన మీను సాంగ్ ప్రోమో నెట్టింట చక్కర్లు కొడుతుండగా.. తాజాగా మేకర్స్ ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను లాంచ్ చేశారు. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో, ప్రణవి ఆచార్య పాడారు. మీనాక్షి చౌదరి వెంకీను ఫాలో అవుతూ సాగే ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. వెంకీ నుంచి అభిమానులు కోరుకునే ఎలిమెంట్స్‌తో సాగుతున్న ఈ సాంగ్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలువబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే సాంగ్ లాంచ్ చేయగా.. మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ దూసుకెళ్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

# తగ్గేదేలే..

## బేబీజాన్ ప్రమోషన్‌లో మంగళసూత్రంతో కీర్తిసురేష్



బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం బేబీ జాన్. నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది కీర్తిసురేశ్. డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది బేబిజాన్ టీం. కాగా కీర్తిసురేశ్ ఇటీవలే ఆంథోని తటిల్‌తో వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. వెడ్డింగ్ తర్వాత కూడా ఏ మాత్రం కాంప్రమైజ్ కాకుండా పక్కా ప్రొఫెషనల్‌గా కనిపిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. రెడ్ డ్రెస్‌లో టీంతో కలిసి కనిపించగా.. మెడలో మంగళసూత్రం స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మొత్తానికి పెళ్లి తర్వాత కూడా సినిమాల విషయంలో ఏ మాత్రం తగ్గేదే లే అంటూ చెప్పకనే చెబుతోందంటున్నారు నెటిజన్లు, అభిమానులు, ఫాలోవర్లు. అంతేకాదు పెళ్లి తర్వాత వస్తున్న హిందీ డెబ్యూ సినిమా సక్సెస్ అవ్వాలని విష్ చేస్తున్నారు.

# రేవంత్ సర్కార్ వర్సెస్ టాలీవుడ్

## ఏడాదిలో ఆరు వివాదాలు!

2024లో ఎన్నో వింతలు విశేషాలు, ఆశ్చకర సంఘటనలు, ఊహించని పరిణామాలు జరిగాయి. ముఖ్యంగా తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక తన మార్క్ చూపించారు. మార్పు అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పాలనా విధానంలో ఎన్నో మార్పులు తెచ్చారు. గత ఏడాదిగా తెలంగాణ ప్రభుత్వం వర్సెస్ టాలీవుడ్ అన్నట్లుగా అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. నాగార్జున ఎన్ కన్వెన్షన్‌తో మొదలైన వివాదాలు.. అల్లు అర్జున్ అరెస్టుతో పాటు బాలకృష్ణ ఇంటికి జీహెచ్ఎంసీ



మార్కింగ్ వంటి ఘటనలు చర్చనీయాంశమయ్యాయి.

### హైడ్రా నుంచి మొదలు

మొదటగా సీఎం రేవంత్ హైడ్రా ప్రవేశ పెట్టి అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టించారు. పేద ధనిక అనే తారతమ్యం లేకుండా అందరినీ ఒకేలా చూశారు. హైడ్రా పేరుతో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ హైడ్రా బాదితుల్లో సినీ ఇండస్ట్రీ నుంచి అక్కినేని నాగార్జున ఒకరు. మొదట్లోనే హైడ్రా పేరుతో నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్‌ను నేలమట్టం చేసి సంచలనం సృష్టించారు.

మాదాపూర్ లోని ఒక చెరువును కబ్జా చేసి నాగార్జున ఎన్ కన్వెన్షన్ అక్రమంగా నిర్మించారని హైడ్రా అధికారులు గుర్తించారు. దీంతో బుల్డోజర్‌ను మొదటిగా నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ పైకి పంపించి దాన్ని నేలమట్టం చేశారు. దీంతో నాగార్జున కోర్టు మెట్లు ఎక్కినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను కొందరు సమర్థించారు. సీఎం అంటే ఇలానే ఉండాలి అంటూ పొగడ్తలు కురిపించారు. ఇక హైడ్రాతో షాక్ తిన్న నాగార్జునకు కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలు అక్కినేని కుటుంబంలో నిద్రలేని రాత్రులకు కారణం అయ్యాయి.

### అక్కినేని ఫ్యామిలీపై మంత్రి సురేఖ సంచలన ఆరోపణలు

నాగ చైతన్య - సమంత విడిపోవడానికి కేటీఆరే కారణం అంటూ మంత్రి సురేఖ చేసిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. గతంలో కేటీఆర్-నాగార్జున మధ్య ఒక డీలింగ్ కుదిరిందన్నారు. ఎన్ కన్వెన్షన్ జోలికి రాకుండా ఉండాలంటే సమంతను తన దగ్గరకు పంపాలని కేటీఆర్ నాగార్జునతో చెప్పారని సంచలన ఆరోపణలు చేశారు. దీంతో నాగార్జున.. సమంతను కేటీఆర్ దగ్గరకు పంపించే ప్రయత్నం చేశారని.. దీనికి ఒప్పుకోకపోవడంతోనే సమంతను ఇంటిలోనుంచి బయటకు పంపించేశారని మంత్రి సురేఖ ఘోరమైన ఆరోపణలు చేశారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై సినీ ఇండస్ట్రీ నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఒక మంత్రి స్థాయిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దారుణమంటూ సినీ ఇండస్ట్రీ ప్రముఖులు ఖండించారు. వెంటనే మంత్రి సురేఖ క్షమాపణలు చెప్పాలంటూ పలువురు డిమాండ్ చేశారు.

### కోర్టుకు నాగార్జున

దీంతో సమంతకు.. మంత్రి సురేఖ క్షమాపణలు చెప్పింది. మరోవైపు నాగార్జు, కేటీఆర్ వేరు వేరుగా ఆమెపై పరువునష్టం దావా వేశారు. ఒక మంత్రి స్థాయిలో ఉండి సురేఖ తన ఫ్యామిలీపై తీవ్ర





ఆరోపణలు చేశారని నాగార్జున కోర్టులో ఆవేదన చెందారు. సమాజంలో తమ ఫ్యామిలీకి ఎంతో పరువు ప్రతిష్ట ఉందన్నారు. ఆమె వ్యాఖ్యలతో వాటికి భంగం కలిగిందని భావోద్వేగానికి గురయ్యారు. దీంతో కోర్టు ఆమెకు వార్నింగ్ ఇచ్చింది. ఇంకెప్పుడూ ఇలాంటి ఆరోపణలు చేయరాదని కోర్టు పేర్కొంది. మరోవైపు సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆమె ఆరోపణల వీడియోలు డిలీట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

### ఎన్టీఆర్ 'దేవర' ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నో పర్మిషన్

దీని అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఇండస్ట్రీలోని స్టార్ హీరో సినిమాకు భారీ షాక్ ఇచ్చింది. జూ. ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమాకు ఊహించని దెబ్బ కొట్టింది. ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ ఊహించని రీతిలో రద్దయింది. ముందుగా ఈ ప్రీరిలీజ్ ఈవెంట్‌కు పర్మిషన్ కోరితే ప్రభుత్వం నిరాకరించింది. దీంతో హైదరాబాద్‌లోని నోవాటెల్ హెూటల్‌లో ఈవెంట్ నిర్వహించగా జనం భారీగా తరలి రావడంతో హెూటల్ అద్దాలు ధ్వంసం అయ్యాయి. పోలీసులు తారఖ్ ఫ్యాన్స్‌పై లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో ప్రభుత్వం తీరుపై ఎన్టీఆర్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అల్లు అర్జున్‌పై కేసు నమోదు

అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా ప్రీమియర్స్‌లో భారీ ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ప్రీమియర్ చూసేందుకు బన్నీ రావడంతో ఫ్యాన్స్ అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో తొక్కిసలాట జరగగా.. ఈ ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు తీవ్ర గాయాలతో హాస్పిటల్ పాలయ్యాడు. దీంతో పోలీసులు అల్లు అర్జున్, థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగానే బన్నీని పోలీసులు రీసెంట్‌గా అరెస్టు చేశారు. అక్కడితో ఆగకుండా కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన నాంపల్లి కోర్టు బన్నీకి 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో బన్నీని చంచల్ గూడ జైలుకు తరలించారు. అదే సమయంలో హైకోర్టు ఈ కేసును విచారించి బన్నీకి 4 వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఇక ఇలా వెళ్లి అలా వచ్చేస్తాడనుకున్న బన్నీకి అక్కడ కూడా షాక్ తగిలింది. కోర్టు ఆదేశాలు తమకు ఇంకా అందలేదని జైలు అధికారులు రాత్రంతా బన్నీని జైల్లోనే పెట్టారు. ఇది మరింత సంచలనం అయింది. రాత్రంతా బన్నీ జైల్లో కిందనే పడుకున్నడని వార్తలు వచ్చాయి. మరుసటి రోజు బన్నీ బయటకొచ్చాడు.

### బాలకృష్ణకు రేవంత్ సర్కార్ షాక్

సీఎం రేవంత్ రెడ్డి నెక్ట్స్ టార్గెట్ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ అన్న ప్రచారం జోరుగా సాగుతోంది. రోడ్డు విస్తరణలో భాగంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ సమీపంలో ఉన్న బాలయ్య నివాసానికి ముంపు పొంచి ఉంది. ఫిల్మ్‌నగర్ రోడ్ నంబర్ 45లోని బాలకృష్ణ ఇంటికి 6 అడుగుల మేర జీహెచ్ఎంసీ అధికారులు మార్కింగ్ వేశారు. దీంతో బాలయ్య ఇంటికి సంబంధించి జీహెచ్ఎంసీ అధికారులు 6 అడుగుల మేర నేలమట్టం చేయనున్నారన్న ప్రచారం జోరుగా సగుతోంది. బాలకృష్ణ - సీఎం రేవంత్ రెడ్డి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. ఈ ఏడాది హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి 24వ వార్షికోత్సవానికి సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్ అభివృద్ధికి



కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో సీఎం కాకముందు ఓ సినిమా ఫంక్షన్లోనూ బాలయ్యపై రేవంత్ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ నేపథ్యంలో బాలయ్య విషయంలో రేవంత్ సర్కార్ వ్యవహారం ఎలా ఉండబోతుందనే అంశంపై జోరుగా చర్చ సాగుతోంది.

### నాగార్జున నుంచి బన్నీ అరెస్ట్ వరకు.. సర్కార్ వ్యూహం ఇదేనా..?

రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిస్థితులు చూస్తుంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్సెస్ టాలీవుడ్‌గా పరిస్థితులు మారిపోతున్నట్టు కనిపిస్తోంది. హైడ్రా ప్రారంభించిన మొదట్లోనే.. అక్కినేని నాగార్జున



ఎన్ కన్వెన్షన్ కూల్చేయటం దగ్గరి నుంచి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయటం వరకు రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలన్నింటిపై సినీ అభిమానులు పోస్ట్ మార్టమ్ మొదలుపెట్టేశారు.

అయితే.. టాలీవుడ్‌పై రేవంత్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో సర్కారుకు మైలేజీ వస్తుందా.. డ్యామేజీ జరుగుతుందా అన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**